




www.voodyam.com

Estd :1999

# వుదయం








సోమవారం, అక్టోబర్ 27, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 253 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal


# ఏపీ కీ మొంథా తుఫాన్ హెచ్చరిక!



అమరావతి ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా బలపడింది. గంటకు 10కిలో మీటర్ల వేగంతో కదులుతూ పోర్ట్‌బ్లెయిర్‌కి 510 కిలో మీటర్లు, విశాఖపట్టణంకు 920, చెన్నైకి 890, కాకినాడకు 920, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు వెయ్యి కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఆదివారం తీవ్ర వాయు గుండం గా మారి.. 28వ తేదీన ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని.. అదేరోజు సాయంత్రం నుంచి రాత్రిలోపు కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని, బుధవారం ఉదయంవరకు తుపాను బలహీనపడుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.తుపాను ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో.. ముఖ్యంగా కోస్తాలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు.తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్లు.. గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు.. విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం, గంగవరం పోర్టుల్లో మొదటి హెచ్చరిక జారీ చేశారు.మొంథా సైక్లోన్ కారణంగా.. ఇవాళ ఆదివారం శ్రీపొట్టి శ్రీరాములు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అదేవిధంగా అల్లూరి సీతా రామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కర్నూల్, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మంగళవారం కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉంది. అదేవిధంగా విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరు పతి, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అంతేకాక.. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, చిత్తూరు, అన్నమయ్య, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోన సమీ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, విశాఖపట్టణం, అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# బస్సు ప్రమాదం ముమ్మాటికి కూటమి ప్రభుత్వ హత్య

- కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు
- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) : ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం స్థానిక దొరసానివల్లెలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ శుక్రవారం తెల్లవారు జామున బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన బస్సు ప్రమాదం ముమ్మాటికి కూటమి ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. ఈ కేసులో ఏ1 ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏ2 ఎక్సైజ్ శాఖ మంత్రి, ఏ3 జాతీయ రహదారి పై బెల్ట్ షాపు నిర్వాహకుడు, ఏ4 ఎక్సైజ్ అధికారులు, ఏ5 రవాణా శాఖ అధికారులు, ఏ6 ప్రవేట్ ట్రావెల్స్ యజమాని, ఏ7 బస్సు డ్రైవర్, ఏ8 బైకర్ అని వివరించారు. టిడిపి నాయకుల ధనార్జన కు సహకరించేందుకు బెల్ట్ షాపు లు ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన అధికారులు, జాతీయ రహదారి పై సమయపాలన లేకుండా బెల్ట్ షాపు నిర్వాహిస్తే నియంత్రణ లేని ఎక్సైజ్ మంత్రి, ఫిట్నెస్ లేని బస్సును రవాణా కు అనుమతించిన అధికారులు, వీరందరినీ అజమాయిషీ చేయలేని ముఖ్యమంత్రి వీరంతా ఈ ఘటనలో బైకర్ తో పాటు ముద్దాయిలే అన్నారు. ఇంకా ప్రతి రోజు కంటికి కనిపించని ఈ మద్యం హత్యలు మరెన్నో జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయంపై డిజిటల్ బుక్ లో పిర్యాదు చేశానని, వైసీపీ అధికారంలోకి రాగానే వీరిని దోషులుగా చేర్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

- పునర్నిర్మాణంతో పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం
- కొండల్లో, అడవుల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ఆలయాల ఆధ్యాత్మిక శోభకు కృషి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



నెల్లూరు(అనుమసముద్రంపేట), ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్ల తో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి నిధులు :రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ. 5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ. 10వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు.టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం :అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకోవాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజకవర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయాలను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆలయాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు,

ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల హత్య




జమ్మలమడుగు ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): కడప జిల్లా జమ్మలమడుగు మండలం మోరగుడి సమీపంలో 60 ఏళ్ల నాగప్ప, 53 ఏళ్ల పెద్దక్క వృద్ధ దంపతుల హత్య కలకలం రేపుతుంది. ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు రోకలి బండతో ఇద్దరి తలలను పగలగొట్టి హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారు నడుపుతున్న ఇటుకల బట్టిలో నిద్రిస్తుండగా ఈ దారుణం జరిగింది. పక్కనే ఉన్న గదిలో పగలగొట్టిన బీరువా, చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. నాగప్పకు గతంలో ఓబులమ్మతో వివాహం కాగా వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తర్వాత పెద్ద భార్య అంగీకారంతోనే పెద్దక్కతో సుమారు 30 ఏళ్లుగా సహజీవనం చేస్తున్నారు. తాడిపత్రి రహదారిలో కొంత స్థలాన్ని లీజుకు తీసుకొని ఇటుకల బట్టి నడుపుతున్నారు.

పెద్ద పసుపుల మోటు లో స్థలాన్ని లీజుకు తీసుకొని మరొక ఇటుకలుమరొక ఇటుకల బట్టిని నడుపుతున్నారు. ఈ జంట హత్యలు డబ్బు కోసమా...ఆస్తి కోసమా ఇలా పలు కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# నందిగామ వద్ద కలకలం..

ఆర్టీసీ బస్సు ఇంజిన్‌లో పొగలు



నందిగామ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): విజయవాడ నుంచి కోదాడ వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు నందిగామ హైవే వద్దకు రాగానే ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో ఆందోళన నెలకొంది.అప్రమత్తమైన డ్రైవర్ సమయస్ఫూర్తిగా బస్సును రోడ్డు పక్కన ఆపాడు...ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా పొగలు రావడంతో ఆందోళన నెలకొంది.విజయవాడ నుంచి కోదాడకు వెళ్తున్న బస్సు నందిగామ హైవే వద్దకు చేరుకునే సరికి ఇంజిన్ భాగం నుంచి పొగలు కక్కడం ప్రారంభమైంది.వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును రోడ్డు పక్కన ఆపి,లోపలున్న 15 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు.ఆ తర్వాత మరో బస్సు ద్వారా వారిని గమ్యస్థానానికి పంపించారు.ఇంధన లీకేజీ కారణంగానే ఇంజిన్ నుంచి పొగలు వచ్చాయని డ్రైవర్ తెలిపాడు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరుగలేదు...

# తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.ఆదివారం సాయంత్రం గూడూరు డివిజన్,వాకాడు మండలం, బాలిరెడ్డి పాలెం వద్ద గతంలో దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులను పరిశీలించిన అలంకారం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,బంగాళాఖాతం లో ఏర్పడిన తుఫాన్ ప్రస్తుతం కాకినాడ విశాఖపట్నం తీరానికి దాదాపు 900 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ తుఫాన్ రానున్న రెండు రోజులలో ఉత్తర పశ్చిమ దిశగా కదిలి, కాకినాడ సమీప తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపిందన్నారు.ఈ తుఫాన్ ప్రభావం కారణంగా ఈనెల 27, 28, 29 అక్టోబర్ తేదీలలో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత జిల్లాలు అంతటా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.భూమిని తాకే సమయంలో తుఫాన్ గాలి వేగం 90%-%100 కి.మీ/గం వరకు ఉండవచ్చన్నారు. తిరుపతి జిల్లాలోని కొన్నిమండలాల్లో 60 70 కి.మీ/గం వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నుంచి 29వ తేదీ వరకు వీలైనంతవరకు జిల్లా లోని ప్రజలు ఇంట్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.వర్షాల సమయంలో కాల్వలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదని సూచించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు లేదా భవనాల్లో నివసించే వారు ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖలు అన్నీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.తుఫాన్ కారణంగా ఎక్కడైనా చెట్లు, విద్యుత్ తీగలు లేదా ఇళ్లపై నష్టం జరిగితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజల ప్రాణఆస్తి రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశలోజిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లాలో నాయుడుపేట, శ్రీకాళహస్తిలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, అలాగే మరో బృందాన్ని కూడా గూడూరులో ఉంచడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రజలందరూ ప్రభుత్వ సూచనలు పాటించి,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఇంఛార్జి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, ఇరిగేషన్ ఎస్సీ రాధాకృష్ణమూర్తి ,గూడూరు,వాకాడు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని రోజులకు నాలుగు రోడ్ల కూడలిలోని రోడ్డు సమస్య పరిష్కారం

ఏవి.రమణ



మైదుకూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) :రాయలసీమలోనే ప్రముఖ కూడలి అయిన మైదుకూరు నాలుగు రోడ్ల కూడలిలో సంవత్సరాల తరబడి ప్రజలు రోడ్డు గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సమస్య పరిష్కరించమని రైతు సేవా సమితి మున్సిపల్ అధికారులకు మీడియా ద్వారా జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులకు తెలియజేసిన సమస్యను ఇన్ని రోజులుపరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసి, ఈరోజు సిమెంట్తో రోడ్డు గుంతను పూ ర్చివేసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మైదుకూరు నియోజకవర్గ అధికారులకు,పాలకులకు సామాజిక ఉద్యమ కార్యకర్తగారైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడిగా, మైదుకూరు నియోజకవర్గపౌరుడిగా మీ ఏవి.రమణ విప్లవాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

## సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థుల పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన

**– కలెక్టర్**



సిద్దిపేటబీ 26 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) లైసెన్సుడ్ సర్వేయర్ స్పెల్– 2 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొంటూ..లైసెన్సుడ్ సర్వేయర్ల కోసం దరఖాస్తు చేసుకుని రెండు నెలల శిక్షణ అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థుల పరీక్షల సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్సెడ్ సర్వేయర్ స్పెల్– 2 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించిన పరీక్షలలో 153 మంది అప్లై చేసుకోగా 130 మంది పరీక్షలకు హాజరయ్యారని 23 గైర్హాజరు అయ్యారని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**– జిల్లా కలెక్టర్ హైమావతి**



సిద్దిపేటబీ 26 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట అర్బన్ మండలం కెసిఆర్ నగర్ లో ఆదివారం మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజన సదుపాయాలు, అన్ని రిజిస్టర్ లు చెక్ చేశారు. కామన్ డైట్ మెనూ ను తప్పనిసరిగా వాడాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో కూరగాయలు, సరుకులు, వంట గది ఎల్లప్పుడూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పుడూ డ్రై గా ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

## భార్యపై హత్య ప్రయత్నం చేసిన భర్త రిమాండ్




జన్నారం, అక్టోబర్ 26(వుదయం విలేకరి) భార్య పై హత్య ప్రయత్నం చేసిన భర్తను రిమాండ్ చేసినట్లు జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు. జగిత్యాల జిల్లా వెలగటూరు మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన అశోక్ కు భీమారం గ్రామానికి చెందిన కోట వనితతో 2021 లో వివాహం జరిగింది. కాగా వారు వివాహ అనంతరం చింతగూడ గ్రామంలో నివాసం ఉంటున్నారు. అశోక్, వనితల కాపురం కొన్ని రోజులు సగవుగా జరిగిన అనంతరం అశోక్ వనిత ను అదనపు కట్నం కావాలంటూ ప్రతిరోజు వేధించేవాడని ఇదే క్రమంలో అధిక కట్నం కావాలంటూ ఆవేశంతో, వనితపై అనుమానం పెంచుకున్న భర్త అశోక్ శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న ఆమె మెడ పై భాగంలో కత్తెరతో పలుమార్లు పొడిచి హత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ విషయంపై వనిత అక్క పోతుల రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ చేసినట్లు ఎస్సై వివరించారు.

## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కేయుసి, దేశాయి పేట ఫిల్టర్ బెడ్ల ఆకస్మిక తనిఖీ



వరంగల్, అక్టోబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) :నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం రోజున కాకతీయ ఫిల్టర్ బెడ్, దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు, నీటి నాణ్యత ను గురించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నీటి నాణ్యతను పరిశీలించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ల నుండి వచ్చే రా వాటర్ లో సమస్య ఏర్పడిందని వర్షాకాలం ముగింపు సమయం లో ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని, గత సంవత్సరం కూడా ఈ సమస్య ఉత్పన్నం అయిందని, శనివారం తో పోల్చితే ప్రస్తుతం నీటి సరఫరా బాగానే జరుగుతుందని, పూర్తిగా సమస్యను పరిష్కారించి నేటి (సోమవారం) నుండి శుద్ధమైన నీరు సరఫరా జరుగుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి ఈఈ రవి కుమార్ డిఈ సతీష్ ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యుత్ షాక్ తలిగిన విద్యార్థికి పరామర్శ



గజ్వేల్, 26 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) విద్యుత్ షాక్ తలిగి అపస్మారక స్థితిలోకి వెల్లిన సంఘటన ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి మన్విక్ (10) పాఠశాలలో జరిగిన పరిస్థితి తెలుసుకొని ఆదివారం చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి మరియు సందబోయిన ఎల్లయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు విద్యార్థి ఇంటికి వెళ్లి సుంచు మన్విక్, తండ్రి స్వామిని కలసి పరమర్శించి, కుమారుని ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఉపాధ్యాయులు పెడుతున్న ఇబ్బందులు గురించి విద్యార్థిని అడిగారు. విద్యను బోధించి రేపటి భవిష్యత్తు సూర్యులుగా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుంది అన్నారు. ఈ ఘటనకు కారణమైన ఆ ఉపాధ్యాయునిపై కఠిన చెర్యలు తీసుకోవాలని రేపు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. వారి వెంట గ్రామ ఎమ్మార్పీఎస్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉబ్బాని ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, మహేష్ లు ఉన్నారు.

## వధూవరులను దీవించిన ఎంపీ కడియం కావ్య



హనుమకొండ, అక్టోబర్ 26 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఉర్సుగుట్ట, ఆకుతోట కన్వెన్షన్ లో జరిగిన పోషాల లీలాదేవి రాజ్ కుమార్ గార్ల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వదించారు. మడికొండ ధర్మసాగర్ రోడ్డులోని ఏ కన్వెన్షన్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీసర ముత్యం రెడ్డి కుమార్తె వివాహా మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హన్మకొండ నయీంనగర్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో జరిగిన శాసనసభ్యులు కడియం శ్రీహరి వ్యక్తిగత సహాయకులు ముక్క రాకేష్ కుమార్తె ముక్క శ్రీకరి నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారి శ్రీకరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇచ్చిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులు



అలంపూర్ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సమీపంలో గత రెండు నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవుతున్న కూడా పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు మిషన్ భగీరథ లీకైన సమీపంలో పత్తి బొలెరో వాహనం బోల్తా గత రెండు నెలలుగా పలుమార్లు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చిన పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిషన్ భగీరథ అధికారులకు గుర్తు రాదా దీనికి సంబంధించిన మిషన్ భగీరథ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అయిజ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రామాలయంలో వైభవంగా తులసి పూజలు, కార్తీక దీపారాధన



నాగర్ కర్నూల్ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం నాడు తులసీమాతకు ప్రత్యేక పూజలు,కార్తీకదీపరాధన వైభవంగా భక్తులచే నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కండాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో ప్రతిరోజు విశిష్ట పూజలు సామూహిక కార్తీకదీపం ఆకాశదీపోత్సవం వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధ, వెంకట్రామన్,విజయలక్ష్మి, వేణుగోపాల్, విద్యాలక్ష్మీ, కరుణశ్రీ, రమాదేవి, కుమారస్వామి,బొడ్డు పాండు, అరుణ,పుల్లయ్య,సుజాత, రాజు, యాదమ్మ, నందకిశోర్, ప్రగతి, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మందమర్రి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



మందమర్రి,అక్టోబర్ 26( వుదయం విలేకరి): రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులుగా కాకతీయ యూనివర్సిటీ అనుబంధ విద్యా సంస్థలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఆడెపు రిషికుమార్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి ప్రభాస్ లు ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లాకు ద్వితీయ బహుమతిని తీసుకు వచ్చారు. వరంగల్ జిల్లా హనుమకొండ క్యాంపస్ గ్రౌండ్ లో మూడు రోజులుగా కాకతీయ యూనివర్సిటీ అనుబంధ విద్య సంస్థల విద్యార్థులకు నిర్వహించిన పేస్ 2 సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో మంచిర్యాల జిల్లా మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ గ్రూపులో మందమర్రి పట్టణానికి చెందిన ఆడెపు రిషికుమార్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి ప్రభాస్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రన్నరప్ కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయాన్ని ఆస్వాదిస్తూ కళాశాల అధ్యాపకులు వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం



జన్నారం, అక్టోబర్ 26(వుదయం విలేఖరి) జన్నారం మండల బిజెపి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ను నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మంచిర్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ లు పట్టణంలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక జ్యోతి గార్డెన్ లో ఆదివారం మధ్యాహ్నం సన్మాన సభను ఏర్పాటు చేశారు. నూతనంగా ఎంపికైన వేర్రబెల్లి రఘునాథ్ ను బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు కార్యకర్తలు నాయకులతో కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేసి విజయం దిశగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో మాయమాటలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎటువంటి న్యాయం చేకూరుస్తలేదన్నరు. మోడీ నాయకత్వంలో బిజెపి మరింత బలంగా తయారవుతుందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తమ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, జిల్లా నాయకులు కొంతం శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శిలు రమేష్ గౌడ్, జగన్, దేవేందర్,రాష్ట్ర నాయకులు పవన్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్,మండల అధ్యక్షుడు బోడ తిరుపతి ప్రధాన కార్యదర్శి రమేష్, జన్నారం మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు గోలి చందు,బీజేవైఎం నిర్మల్ జిల్లా కార్యదర్శి ముడుగు ప్రవీణ్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఆర్ఎస్ఎస్ కవాతు



బెల్లంపల్లి, అక్టోబర్26 (వుదయం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ దేశ, దైవ భక్తిని కలిగి ఉండాలని, అలాగే..హిందు సమాజ పరిరక్షణకు కృషి చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు ఘనవేశదారి అన్నారు. ఆదివారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తాండూరు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని విద్యాభారతి పాఠశాల నుండి ఐబీ మీదుగా భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా దారి పొడవునా స్థానికులు మహిళలు పూలు చల్లారు. అనంతరం మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోకి ఆర్ఎస్ఎస్ విధానాలను తీసుకెళ్లాలని సూచించారు. హిందూ సమాజం జాగృతం కావాల్సిన అవసరముందని, అందరు విధిగా కుటుంబ విలువలను పాటించాలన్నారు.

## మన్న చర్చిలో రేకులు షెడ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని మన్న చర్చిలో రేకుల షెడ్డు నిర్మాణానికి స్థానిక క్రిస్టియన్ సోదరులు, మన్న చర్చి నిర్వాహకుల వినతి మేరకు ఆదివారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మన్న చర్చి ని సందర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, చర్చి ఫాస్టర్ నెల్సాన్, మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, పోగులకొండ వేణు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, జీవన్, మైస వెంకటేశం, చందు లక్ష్మన్, పిరని రవీందర్, ఎండీ యకూబ్, ఐత జంపి, గుండె రాకేష్ స్థానిక నాయకులు, క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం



అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):ధర్మసాగర్ గ్రామంలో ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు గుర్రం ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం మొన్న 23 వ తారీఖు నాడు తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో పెద్ద మొత్తంలో ఆర్ ఎల్ బి మరియు పంచాయతీరాజ్ ట్రైబల్ వెల్ఫేడ్ డిపార్ట్మెంట్ ద్వారా దాదాపు 119 నియోజకవర్గంలో డిటి రోడ్లను,మొదటి విడతగా కొన్ని డిటి రోడ్లను తీసుకొని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రేవంత్ రెడ్డి తో ఉన్న సత్సంబంధంతో నిధులను విడుదల చేయడం. దానికి ఆమ్ అని పేరు పెట్టి ఫస్ట్ పేస్ కింద స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 300 వందల 3.71 లక్షల నిధులు తీసుకురావడం జరిగింది. పంచాయతీరాజ్ ద్వారా ధర్మసాగర్ మండలానికి కి మూడు రోడ్ల నిర్మాణం రావడం జరిగింది. ఆర్ ఎల్ బి డిపార్ట్మెంట్ ద్వారా రెండు రోడ్లు మంజూరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మాజీ సర్పంచి ఎర్రవెల్లి శరత్, గ్రామ అధ్యక్షుడు చాకలి దుర్గయ్య, నాగరాజు, రఘు, బొడ్డు లేని, బొడ్డు కుమార్, వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా కార్యక్రమం



సత్తుపల్లి అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి పట్టణం రాణి సెలెబ్రేషన్స్ లో 14,300 మంది నిరుద్యోగ యువత తో సత్తుపల్లి నియోజకవర్గం చరిత్రలో మెగా జాబ్ మేళా నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ 4,611 మందికి కంపెనీస్ ద్వారా ఆదివారం ఆఫర్ లెటర్స్ అందజేశారు. ఆన్లైన్ ద్వారా మెగా జాబ్ మేళాకు రిజెస్ట్రేషన్ చేసుకున్న వారు 11,500 మంది మరియు ఆఫ్లైన్ ద్వారా రీజస్టర్ చేసుకున్న వారు 2,818 మంది. పాల్గొన్న సుమారు 72 కంపెనీలు... ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయినా యువత కు అక్కడిక్కడే సెలెక్టెడ్ లెటర్స్ కంపెనీ వారితో కలిసి అందించారు. సత్తుపల్లి సింగరేణి వారి సహకారం మరియు టాస్క్ సంస్థ సహకారం తో జాబ్ మేళా నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. జాబ్ మేళా పాల్గొన్న కంపెనీ హెచ్ ఆర్ లు అందరికి మరియు సింగరేణి ఉద్యోగ సిబ్బంది కీ అందరిని సన్మానించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిదులుగా పాల్గొన్న ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి సింగరేణి జనరల్ మేనేజర్ సాలెం రాజు సింగరేణి పిఓ ప్రహ్లాద్ పిఓ నరసింహ రావు మరియు టాస్క్ సంస్థ మరియు అన్ని ప్రభుత్వ శా అధికారులు ఏఎంసీ చైర్మన్ లు 5 మండలాల కాంగ్రెస్ నాయకులు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు ప్రజలు స్వచ్చంద సేవా సంస్థ లు, లైన్స్ క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

## పాగుంట వెంకన్నను సన్నిధిలో సీనియర్ జర్నలిస్టులు



గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు లోకేష్ ఆచారి, చుక్క సుదర్శన్ రెడ్డి ఆదివారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంటా ఆలయ సిబ్బంది శీను తదితరులు ఉన్నారు.

# బిజినెస్

## ఫండ్‌పై రాబడిని పెంచే చిట్కాలివే..

మ్యూచువల్ ఫండ్లు దీర్ఘకాల పెట్టుబడికి ఒక అనువైన మార్గం. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి సులభమైన, అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాల్లో ఒకటి. లు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టే ప్రయోజనాన్ని అందిస్తాయి. వీటిపై రాబడిని పెంచడానికి వ్యూహాత్మక ఆలోచన అవసరం. పెట్టుబడులను పెంచడానికి, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మీకు సహాయపడే కొన్ని ముఖ్యమైన చిట్కాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. వీలైనంత త్వరగా ప్రారంభించడం వల్ల మీ డబ్బు పెరగడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. కాబట్టి, మీరు ఎంత త్వరగా ప్రారంభిస్తే, దీర్ఘకాలంలో అధిక రాబడిని పొందే అవకాశాలు అంత మెరుగ్గా ఉంటాయి. ముందుగా పెట్టు బడి పెట్టిన చిన్న మొత్తాలు కూడా కాలక్రమేణా పెద్ద మొత్తంలోకి వృద్ధి చెందుతాయి, మీ భవిష్యత్తు కోసం గణనీయమైన మూలధనాన్ని నిర్మించుకునే అవకాశముంటుంది. పెట్టు బడి స్థిరత్వం, పనితీరు విజయానికి స్థిరత్వం కీలకం. మీ షెడ్యూల్‌కు కట్టు బడి ఉండండి, క్రమం తప్పకుండా పెట్టుబడి సహకరాన్ని అందజేయండి. అవసరమైతే తప్ప మీ పెట్టుబడులను తప్పద్దు/ నిలిపి వేయొద్దు. స్థిరమైన పెట్టుబడులు.. రూపాయి-వ్యయ సగటు నుంచి ప్రయోజనం పొందేలా చేస్తాయి, మార్కెట్ అస్థిరత ప్రభావాన్ని తగ్గిస్తాయి. గత 3-5 సంవత్సరాలుగా ఫండ్ ఎలా పని చేసిందో సమీక్షించండి. ఫండ్ మేనేజర్, ఫండ్ పనితీరులో కీలక పాత్ర పోషిస్తారనే విషయం తెలిసిందే. ఇలాంటి ఫండ్లను వారు ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో/నిర్వహించారో తెలుసుకోవడానికి ఫండ్ మేనేజర్ అనుభవం, ట్రాక్ రికార్డ్‌ను తనిఖీ చేయండి. సరైన మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఫండ్‌ను ఎంచుకునే ముందు, మీ ఆర్థిక లక్ష్యం, రిస్క్ సామర్థ్యాన్ని



అంచనా వేయండి. ఈక్విటీ ఫండ్లు దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందించే అవకాశముంది. సురక్షితమైన రాబడి కోసం, మీరు హైబ్రిడ్ ఫండ్లను కూడా ఎంచుకోవచ్చు. లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ లేదా హైబ్రిడ్ ఫండ్‌ల వంటి విభిన్న పెట్టుబడి వ్యూహాలను అనుసరించే మ్యూచువల్ ఫండ్లను ఎంపిక చేసుకోండి. ఇవి మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచడంలో సహాయపడి, పెట్టుబడి రిస్క్‌ను తగ్గిస్తాయి. పెట్టుబడులకు సంబంధించిన మార్కెట్ సమాచారం గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. మీరు ఎంచుకున్న ఫండ్ల పనితీరును పర్యవేక్షించి, మీ పోర్ట్‌ఫోలియోను కాలానుగుణంగా సమీక్షించండి. మీ ఫండ్ లక్ష్యాలు లేదా నిర్వహణలో మార్పుల గురించి తెలుసుకోండి. సమాచారం పొందడం చాలా ముఖ్యం అయినప్పటికీ, మీ %బూశ్రా% పోర్ట్‌ఫోలియోలో తరచూ మార్పులు చేయకుండా ఉండడం మేలు. ఫండ్లను తరచూ మార్చడం వల్ల అధిక ఖర్చులతో పాటు రాబడికి ఆటంకం ఏర్పడుతుంది. మీ పెట్టుబడి వ్యూహానికి కట్టుబడి ఉండండి. మీ ఆర్థిక లక్ష్యంలో లేదా రిస్క్ సామర్థ్యం స్థాయిలో ఆటంకాలు ఎదురైనప్పుడు మాత్రమే మార్పుల గురించి ఆలోచించండి. మీ ఆదాయం పెరుగుతున్న కొద్దీ, మీ %బూశ్రా% మొత్తాన్ని కొద్ది కొద్దిగా పెంచడానికి ప్రయత్నించండి. ఇది, మీకు ఆర్థిక భారం లేకుండా పెట్టుబడులను పెంచడానికి వీలు కల్పిస్తుంది. చిన్న ఇంక్రిమెంట్లు కూడా మీ పెట్టుబడిని వేగంగా పెంచడంలో సహాయపడతాయి. మీరు ముఖ్యమైన సందర్భాల్లో..అంటే, మీరు వివాహం చేసుకున్నప్పుడు, పిల్లలు కలిగి ఉన్నప్పుడు, పదోన్నతి పొందినప్పుడు మీ %బూశ్రా% మొత్తాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవచ్చు. చాలా ఫండ్ హౌస్‌లు టాప్-అప్ %బూశ్రా% ఎంపికలను అందిస్తాయి. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడానికి మీరు ఏటా లేదా అర్థ-వార్షికంగా మీ మొత్తాన్ని పెంచుకోవచ్చు. మీ మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచడం వల్ల నష్ట ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అంటే, మీ మొత్తం మూలధనాన్ని ఒకే పథకంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా, మీరు దాన్ని వివిధ ఫండ్లలో విస్తరించడాన్ని పరిగణించవచ్చు. ఉదాహరణకు, మీరు నెలకు రూ.15,000 పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నారని అనుకుందాం. ఒకే మ్యూచువల్ ఫండ్ పథకంలో మొత్తం డబ్బును పెట్టుబడి పెట్టే బదులు, మీరు రూ.8,000 లార్జ్-క్యాప్ ఫండ్, రూ.4,000 మిడ్-క్యాప్ ఫండ్, రూ.3,000 స్మాల్-క్యాప్ ఫండ్‌కు కేటాయించవచ్చు. ఈ విధంగా, మీరు వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్ల నుంచి ఎక్స్‌పోజర్ పొందుతారు. అలాగే, ఆర్థిక ఇబ్బందులు ఎదురయితే, వీటిలో సులభంగా ఆపడానికి మీకు వీలుంటుంది.

## ఐదేళ్లలోపు చిన్నారులకు బాల ఆధార్..



దేశంలో ప్రతి పౌరుడికీ ఆధార్ గుర్తింపు తప్పనిసరి. ఇది వ్యక్తిగత గుర్తింపు, చిరునామా రుజువుగా ఉపయోగ పడుతుంది. అయితే, ఐదేళ్లలోపు పిల్లల కోసం బాల ఆధార్ అందుబాటులో ఉంటుంది. ఇందులో చిన్నారి పేరు, ఫొటో, పుట్టిన తేదీ.. తదితర వివరాలు ఉంటాయి. తల్లిదండ్రుల్లో ఒకరి మొబైల్ నంబర్‌తో లింక్ చేయాల్సిఉంటుంది. ఈ వయసు వరకు పిల్లల బయోమెట్రిక్ (వేలిముద్రలు, ఐరిస్ స్కాన్) అవసరం ఉండదు. ఈ కార్డు కాల పరిమితి పిల్లలకు ఐదేళ్ల వయసు వచ్చే వరకే. తర్వాత వేలిముద్రలు, కంటిపాప వంటి వివరాలను అందజేసి ఆధార్‌కార్డుని అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. చాలా సందర్భాల్లో పిల్లలకు ఆధార్ అవసరం పడుతుంది. అందువల్ల బాల ఆధార్ లేదా బ్లూ ఆధార్ తీసుకోవడం ముఖ్యం. మరి దీనికి ఎలా దరఖాస్తు చేయాలి? ఏయే డాక్యుమెంట్లు కావాలి? కావాల్సిన డాక్యుమెంట్లు చిన్నారి బర్త్ సర్టిఫికేట్ లేదా ఆస్పత్రి డిశ్చార్జ్ సమరీ డాక్యుమెంట్ తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్ కార్డ్ (చిన్నారి ఆధార్‌కు లింక్ చేస్తారు) చిరునామా వివరాలు మీ నగరాన్ని ఎంచుకుని మొబైల్ నంబర్ ఎంటర్ చేసి ఓటీపీతో వెరిఫై చేయాలి. దగ్గరలోని ఆధార్ సేవా కేంద్రం లేదా నమోదు కేంద్రానికి వెళ్లే తేదీ, సమయం బుక్ చేసుకోవాలి. అపాయింట్‌మెంట్ రోజున తల్లి దండ్రుల్లో ఒకరు తమ బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేసి ఆధార్ వివరాలు ఇవ్వాలి. చిన్నారి పుట్టిన తేదీ వివరాలు, అవసరమైన డాక్యుమెంట్‌లు, అప్లికేషన్ ఫారమ్ సమర్పించాలి. ప్రాసెస్ పూర్తయిన తర్వాత బాల ఆధార్ మీ ఇంటి చిరునామాకు పోస్టులో వస్తుంది. మీ అప్లికేషన్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు ఉడాయ్ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆఫ్‌లైన్ విధానం.. దగ్గరలోని ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లి అక్కడ ఫారమ్ పూరించాలి. చిన్నారి డాక్యుమెంట్లతో పాటు తల్లిదండ్రుల్లో ఒకరు తమ బయోమెట్రిక్, ఆధార్ వివరాలు ఇవ్వాలి. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఒక దాంట్లో ఎన్‌రోల్‌మెంట్ ఐడీతో స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.


## కారు బీమా వేరే సంస్థకు మారిస్తే..

ప్రస్తుతం వాహనానికి బీమా అందిస్తున్న కంపెనీ నుంచి మరో కంపెనీకి మారేందుకు కారణం డబ్బు ఆదా చేయాలనే ఆలోచనే. బీమా సంస్థలు తాము అందించే పాలసీల ధరలను ఎప్పటికప్పుడు మారస్తుంటాయి. కొత్త పాలసీదారులను ఆకర్షించేందుకు రాయితీలు, ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంటాయి. పలు సంస్థలు అందించే ప్రీమియాలను పోల్చి చూసుకొని, పాలసీని ఎంచుకోవచ్చు. ఆన్‌లైన్‌లో పాలసీలను తక్కువ ధరకే ఇచ్చే సంస్థలూ ఉంటాయి. కొన్ని బీమా కంపెనీలు క్లెయిం-ఫ్రీ ట్రాన్స్‌ఫర్ బోనస్‌లనూ అందిస్తుంటాయి. ఇవి నో క్లెయిం బోనస్‌కన్నా కాస్త అధికంగానే ఉంటుంది. దీనివల్ల ప్రీమియం కాస్త తగ్గే అవకాశం ఉంటుంది. పాలసీ వ్యవధిలో లేదా పునరుద్ధరణ సమయంలో వాహన బీమా సంస్థను మార్చడం వల్ల అదనపు రక్షణ పొందే వీలుంటుంది. మీ ప్రస్తుత పాలసీ ప్రమాదాలు, దొంగతనాలు, లేదా ప్రకృతి విపత్తుల వంటి ప్రతికూల పరిస్థితులకు తగిన రక్షణ అందించడం లేదు అనుకోండి. మరో కంపెనీకి మారినప్పుడు వీటన్నింటికీ అధిక మొత్తం రక్షణ కల్పించేలా చూసుకోవచ్చు. సున్నా శాతం తరుగుదల, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, రిటర్న్-టు-ఇన్వాయిస్ రక్షణ వంటివీ ఎంచుకోవచ్చు. బీమా కంపెనీ క్లెయిం పరిష్కారం సమయంలో ఎలా స్పందిస్తోంది అన్నదీ చూసుకోవాలి. మీ ప్రస్తుత పాలసీ ఉన్న సంస్థ సేవలు మీకు సంతృప్తిని ఇవ్వకపోతే, మెరుగైన సేవలను అందిస్తున్న మరో సంస్థకు మారే ఆలోచన చేయొచ్చు. ఇప్పుడు చాలా కంపెనీలు క్లెయింను ఆన్‌లైన్‌లోనే సులభంగా పరిష్కరిస్తున్నాయి. దీనికి భిన్నంగా ఇంకా పాత పద్ధతుల్లోనే సేవలను అందించే బీమా సంస్థ నుంచి బయటకు రావడమే ఉత్తమం. ఒకే సంస్థలో ఇతర పాలసీలు సాధారణ బీమా సంస్థలు వాహన బీమా పాలసీతోపాటు ఆరోగ్య, వ్యక్తిగత ప్రమాద, క్రిటికల్ ఇల్‌నెస్‌లాంటివీ అందిస్తాయి. మీరు ఇప్పటికే ఆ సంస్థలో ఆరోగ్య బీమా, గృహ బీమా పాలసీలను తీసుకుంటే, మీ వాహన బీమా పాలసీపై రాయితీ ఇచ్చే అవకాశంఉంటుంది. ఒకసారి బీమా సంస్థను సంప్రదించి, పూర్తి వివరాలు తెలుసుకోండి. దీనివల్ల ప్రీమియం ఆదా అవుతుంది. బీమా సంస్థ మారేప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. బీమా సంస్థను మార్చుకోవాలనుకున్నప్పుడు పాత పాలసీ ముగిసిన వెంటనే కొత్త పాలసీ అమల్లోకి వచ్చేలా చూసుకోవాలి. ఒకవేళ అమల్లోకి రాకపోతే, వాహనం బీమాలేకుండానే ఉండిపోతుంది. ఒక్క రోజు బీమా రక్షణ లేకుండా వాహనాన్ని నడిపితే, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, పాత పాలసీ ముగిసిన వెంటనే కొత్త పాలసీ అమల్లోకి రావాల్సిందే. పాలసీ ఏడాది మధ్యలోనే మరో సంస్థకు మారేందుకూ అవకాశం ఉంది. కానీ, దీనికి కొన్ని రుసుములు ఉండొచ్చు.



## సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు ఇవే..

బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు..రిస్క్‌కు దూరంగా ఉండేవారికి, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు మెరుగైన పెట్టుబడి ఎంపికగా కొనసాగుతున్నాయి. సాధారణ డిపాజిటర్లతో పోలిస్తే సీనియర్ సిటిజన్లు 0.50% వరకు అదనపు వడ్డీ రేటును పొందొచ్చు. మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా సీనియర్ సిటిజన్లు తమ పెట్టుబడి మొత్తాన్ని రక్షించుకోవడానికి ఎఫ్‌డీ మీద అధిక ఆసక్తి చూపుతారు. డిపాజిట్‌పై రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కూడా ఉంటుంది. రూ.5 లక్షలు దాటి డిపాజిట్ చేసేటప్పుడు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల కంటే ప్రముఖ ప్రభుత్వ/ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించడం మంచిది.





# ఆట

## ఫామ్‌లోకి రోహిత్ శర్మ.. వరుసగా రెండో హాఫ్ సెంచరీ

మొన్నటి వరకూ ఫామ్‌లేమితో ఇబ్బంది పడిన రోహిత్ శర్మ ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో అదరగొట్టేస్తున్నాడు. వరుసగా రెండో హాఫ్ సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. సిడ్నీ వేదికగా జరుగుతోన్న మూడో వన్డేలోనూ 63 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. కెరీర్‌లో అతడికిది 60వ హాఫ్ సెంచరీ. ఈ క్రమంలోనే హిట్‌మ్యాన్ వన్డేల్లో ఆస్ట్రేలియాపై 2,500 పరుగులు పూర్తి చేసుకున్నాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో కూడా అర్ధశతకం చేసిన సంగతి తెలిసిందే. దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన విరాట్ కోహ్లీకి ఆసీస్ గడ్డపై తొలి రెండు మ్యాచుల్లో చుక్కెదురైంది. వరుసగా రెండు మ్యాచుల్లోనూ డకౌట్ అయి చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు మూడో వన్డేలోనూ ఇలాగే ఆడితే అతడిపై విమర్శల దాడి మరింత పెరిగిపోయేది. కానీ, సిడ్నీ మైదానంలో ఆ ఛాన్స్ విమర్శకులకు ఇవ్వలేదు. ఎదుర్కొన్న తొలి బంతికే సింగిల్ తీశాడు. ఆ తర్వాత కూడా బౌండరీలు బాది పాత కోహ్లీని అభిమానులకు గుర్తు తెచ్చాడు. ఈ క్రమంలో రోహిత్‌తో కలిసి రెండో వికెట్‌కు అర్ధశతక భాగస్వామ్యం నిర్మించాడు. సిడ్నీ మైదానంలో బ్యాటింగ్‌కు వస్తున్న సమయంలో విరాట్ కోహ్లీకి అభిమానులు స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. సింగిల్ తీసిన సమయంలోనూ చప్పట్లతో అభినందించారు.



## ఆస్ట్రేలియాతో మూడో వన్డే..



ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ చేశాడు. 63 బంతుల్లో అర్ధశతకం అందుకున్న హిట్ మ్యాన్ మరో 42 బాల్స్‌లో శతకం పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు అంతర్జాతీయ కెరీర్‌లో రోహిత్‌కు ఇది 50వ సెంచరీ. ఇప్పటివరకు టెస్టుల్లో 12, వన్డేల్లో 33, టీ20ల్లో ఐదు శతకాలు చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ అర్ధ శతకం బాదాడు. ఈ సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సింగిల్ తీసిన అతను తర్వాత కూడా బౌండరీలు బాదుతున్నాడు. ఈ క్రమంలోనే 56 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. విరాట్‌కు వన్డేల్లో ఇది 75వ హాఫ్ సెంచరీ. 33 ఓవర్లకు భారత్ స్కోరు 200/1. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 236 పరుగులకు ఆలౌటైంది.

## ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు వేధింపులు.. నిందితుడు అరెస్ట్!

వన్డే ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా మహిళా జట్టు భారత్‌లో ఉంది. ఇవాళ ఇండోర్ వేదికగా ఇంగ్లాండ్‌తో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆ జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్లను ఓ ఆకతాయి వేధింపులకు గురిచేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. హోటల్ గది నుంచి కెఫేకు తమ ప్లేయర్లు నడిచివెళ్తుండగా నిందితుడు అసభ్యంగా ప్రవర్తించినట్లు జట్టు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితుడు అకీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇండోర్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఆసీస్ ప్లేయర్లు ఉంటున్నారు. ఇదంతా గురువారం జరిగినట్లు సమాచారం. వన్డే ప్రపంచకప్‌లో ఇవాళ కీలకమైన మ్యాచ్. అగ్రస్థానం ఎవరనేది తేల్చే పోరు. సెమీస్‌లో టీమ్ ఇండియాకు ఎదురయ్యే ప్రత్యర్థి ఎవరో కూడా ఆ మ్యాచ్‌తో తెలిసిపోతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇంగ్లాండ్, భారత్ ఆ తర్వాత కొనసాగుతున్నాయి. నాలుగో ప్లేస్‌లో ఉన్న టీమ్‌ఇండియా మొదటి స్థానంలో ఉండే టీమ్‌ను సెమీస్‌లో ఢీకొట్టనుంది. ఇక లీగ్ స్టేజ్‌లో భారత్ తన చివరి మ్యాచ్‌ను ఆదివారం బంగ్లాదేశ్‌తో నవీ ముంబయిలో ఆడనుంది.




## విరాట్ సూపర్ క్యాచ్..

భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఆడుతున్న సంగతి తెలిసిందే. విరాట్ రెండు మ్యాచుల్లో డకౌట్ కాగా.. రోహిత్ ఒక హాఫ్ సెంచరీ చేశాడు. ఇవాళ ఆసీస్‌తో మూడో వన్డే బరిలోకి దిగారు. ఆస్ట్రేలియా టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో సీనియర్లు తమ అద్భుతమైన ఫీల్డింగ్‌తో అబ్బురపరిచారు. విరాట్ కోహ్లీ షార్ప్ క్యాచ్‌ను అందుకోగా.. రోహిత్ చురుకైన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. అది వాషింగ్టన్ సుందర్ బౌలింగ్. ఇన్నింగ్స్‌లో 23వ ఓవర్. అవుట్‌సైడ్ ఆఫ్ వేసిన బంతిని ఆసీస్ బ్యాటర్ మాథ్యూ షార్ట్ బలంగా బాదాడు. అంతా ఫోర్ వెళ్లడం ఖాయమని భావించారు. ఎందుకంటే అతడు కొట్టిన వేగం అలాంటిది. కానీ, స్కేర్ లెగ్‌లోని విరాట్ కోహ్లీ (%ఎఱతీష్ ఖశీష్ట్రశ్రీఱ%) సూపర్‌గా క్యాచ్ అందుకొన్నాడు. ఆ దెబ్బకు షార్ట్ (30) తీవ్ర నిరాశతో పెవిలియన్ బాట పట్టాడు. సిడ్నీ మైదానమంతా కోహ్లీ పేరుతో హోరెత్తిపోయింది. ఇక రోహిత్ శర్మ కూడా తన ఫిట్‌నెస్ పవర్ ఏంటో చూపించాడు. అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసాలతో బంతిని ఆపాడు. మరో రెండేళ్ల పాటు ఎలా నెట్టుకొస్తారోననే అనుమానాలు కలిగిన వారికి రోహిత్, విరాట్ తమ ఫీల్డింగ్‌తో జవాబు చెబుతు న్నారు. విరాట్ కోహ్లీ అంటే మైదానంలో ఎప్పుడూ చురుగ్గానే ఉంటాడు. అయితే, గత రెండు మ్యాచుల్లో డకౌట్ కావడంతో సిడ్నీ మ్యాచ్ అనంతరం వీడ్కోలు చెబుతాడనే చర్చ సాగుతోంది. కానీ, విరాట్ మాత్రం ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు కనిపించలేదని మాజీలు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సిరీస్ కోసం నాజూగ్గా తయారై వచ్చిన రోహిత్ ఫీల్డింగ్, రన్నింగ్‌లో ఎలా ఉంటాడోనని కాస్త సందేహం వచ్చింది.



## సంపాదకీయం

### జగమెరిగిన దౌత్యవేత్త కె. ఆర్.నారాయణన్

పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్యవేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు. కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1920 అక్టోబర్ 27 – 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝవూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. నారాయణన్ వాస్తవానికి 4 ఫిబ్రవరి 1921 న జన్మించినట్లు చెపుతారు. అయితే ఆయన మేనమామ, పాఠశాలలో యాదృచ్ఛికంగా 27 అక్టోబర్ 1920ను నమోదు చేయించినట్లు చెపుతారు. అదే తేదీని నారాయణన్ తన పుట్టిన తేదీగా ఎంచుకుని, అధికారికంగా ఉండటానికి అనుమతించారు. అలా అధికారిక రికార్డుల ప్రకారం, తేదీ 27 అక్టోబర్ 1920 జన్మదినం అయింది. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936%–%37) పూర్తి చేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938%–%40) పూర్తి చేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944%–%45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు. పాత్రికేయులుగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమిం చారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పని చేసారు. థాయ్‌లాండ్ (1967%–%69), టర్కీ (1973%–%75), చైనా(1976%–%78) ల భారత అంబాసిడర్ గా ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970%–%72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా (1976) ఉన్నారు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్–ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు. ఈ అనుభవం తన ప్రజా జీవితానికి పునాదిగా ఆయన అభివర్ణించాడు. తరువాత పదవీ విరమణ నుండి తిరిగి వచ్చి ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో 1980 నుండి 84 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారత అంబాసిడర్ గా తన సేవలనందించారు. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాల లోనికి ప్రవేశించారు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్టపాళం నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. 1985 లో ప్లానింగ్, 1985–86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986–89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పదవులను స్వీకరించారు. 1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నుకో బడ్డారు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకులు, పూర్వపు భారత దేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించారు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా ఆయనను అభ్యర్థిగా ప్రకటించాయి. తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. అలా ఆయన ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్ని కయ్యారు. రాష్ట్రపతి ఎన్నికలలో ఆయనకు 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చాయి. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అధ్యక్షుని ఎన్నిక ఇది. ఆయనకు టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఆ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింప బడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింప బడ్డారు. అధ్యక్షునిగా నారాయణన్ తన వివేచనా శక్తులను ఉపయోగించి ఆయన తీసుకున్న వివిధ నిర్ణయాలు, ఆలోచనను దేశానికి వివరించే ముఖ్యమైన ఆచరణను ప్రవేశపెట్టారు. ఇది అధ్యక్షుడి పనితీరులో పారదర్శకతకు దారి తీసింది. నారాయణన్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎవరికీ సభలో విశ్వాసం పొందవలసిన స్థితి లేదని వారితో సంప్రదింపుల ద్వారా నిర్ణయించు కున్న తరువాత లోక్ సభను రెండు సార్లు రద్దు చేయ బడింది. అధ్యక్షులుగా నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునః పరిశీలించమని రెండు సార్లు కోరారు. గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు ఆ విధంగా పునః పరిశీలను కోరారు. భారత రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తరువాత కె.ఆర్. నారాయణన్ తన భార్య ఉషతో పాటు తన శేష జీవితాన్ని సెంట్రల్ ఢిల్లీ బంగ్లా (34 పృథ్వీ రోడ్) లో గడిపారు. ముంబై (21 జనవరి 2004) లో వరల్డ్ సోషల్ ఫోరమ్ "ప్రత్యామ్నాయ ప్రపంచీ కరణ ఉద్యమానికి" తన మద్దతును అందించారు.

# భారత పదాతి దళం – దేశానికి కవచం

పదాతి దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27న జరుపుకుంటారు. 1947లో కశ్మీర్‌ను పాకిస్తాన్ ఆక్రమించకుండా కాపాడిన రోజును గుర్తు చేసుకుంటారు. 1947లో పాకిస్తాన్ కశ్మీర్‌ను ఆక్రమించడానికి ప్రయత్నించింది. భారత సైన్యం దాడిని విఫలం చేసింది. భారత సైన్యం లో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందించిన సేవలు గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. భారత సైన్యంలో అతిపెద్ద దళం పదాతి దళం. భూమిపై యుద్ధాలు చేయడం వీరి ప్రధాన బాధ్యత. వీరు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తారు. పదాతిదళ దినోత్సవం ముఖ్య ఉద్దేశం దేశానికి సేవ చేస్తూ తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరులను గౌరవించి, హృదయపూర్వక నివాళి అర్పించడం. అంతేకాదు, భారత సైనికులు చేసిన త్యాగాలు, సేవల గురించి దేశ ప్రజలకు అవగాహన కల్పించడం. భారత్ పాక్ ల మధ్య జరిగిన నాలుగు యుద్ధాలలో ఇది మొదటిది కశ్మీర్ యుద్ధం. స్వాతంత్ర్యం పొందిన రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధ పరిణామాలు నేటికీ ఇరు దేశాల భౌగోళిక, రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. కశ్మీర్ విలీనం విషయంలో అప్పటి రాజు హరిసింగ్ తీసుకున్న నిర్ణయం పాక్‌కు షాకిచ్చింది. దీంతో కశ్మీర్‌ను ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్న పాక్‌కు.. భారత్ సైన్యం తగిన గుణపాఠం చెప్పిన తరిమి కొట్టింది. భారత సైన్యంలో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందజేస్తోన్న సేవలకు గుర్తుగా ఏటా అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. అక్టోబర్ 27 భారత సైన్యానికి చాలా ముఖ్యమైన రోజు. 1947లో ఇదే రోజున భారత సైనికులు.. పాకిస్థాన్ మద్దతుతో జమ్మూ కశ్మీర్‌ను ఆక్రమించేందుకు వచ్చిన మూకలను పొలిమేరల నుంచి తిప్పికొట్టి తోకముడిచేలా చేశారు. దేశ విభజన తర్వాత కశ్మీర్ సంస్థానం ఎటు



వెళ్ళాలో తేల్చుకోలేని పరిస్థితిలో మిగిలింది. కశ్మీర్ తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టుకోవాలని బలంగా కోరుకున్నప్పటికీ.. నాటి రాజకీయ పరిణామాలు ఎటో ఒకవైపు విలీనం కావాల్సిన పరిస్థితిని కల్పించాయి.


1947 ఆగస్టులో విభజన కారణంగా సాగిన హింస నుంచి కశ్మీర్ కూడా తప్పించుకోలేక పోయింది. పాకిస్థాన్ గిరిజనులు కశ్మీర్‌లోని మొహూరా విద్యుత్ కేంద్రంపై దాడి చేయాగా, హరిసింగ్ భారత ప్రభుత్వం సాయం కోరారు. వెంటనే స్పందించిన భారత ప్రభుత్వం రాజుకు అండగా సైన్యాన్ని పంపింది. పాకిస్తాన్ గిరిజనులుగా చెప్పుకునే కబాలీలను భారత సైన్యం తరిమికొట్టింది. ఆ తర్వాత కశ్మీర్‌ను భారత్‌లో కలుపుతున్నట్లు ఒప్పందంపై అక్టోబరు 26న మహారాజు హరిసింగ్ సంతకం చేశారు.భారత ప్రధాని నెహ్రూ ఆదేశాలతో సిక్ రెజ్మెంట్ మొదటి బెటాలియన్.. అక్టోబరు 27న శ్రీనగర్ చేరుకుని పాక్ చొరబాటు దారులను తరిమి తరిమి కొట్టింది. పాక్ రేంజర్ల నుంచి కశ్మీర్‌ను కాపాడిన భారత సైన్యం.. ఈ క్రమంలో అనేక మంది సైనికులను కోల్పోయింది. పాకిస్తాన్ ఆక్రమణ దారులను అరికట్టడంలో లెఫ్టినెంట్ కల్నల్ దివాన్ రంజిత్ రాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ దురదృష్టవశాత్తు బారాముల్లా ప్రాంతంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆయన ధైర్యసాహసాలు, దేశం పట్ల ప్రేమకు గుర్తుగా మరణానంతరం మహావీర చక్ర అవార్డు వరించింది. పదాతి దళం యొక్క ముఖ్య విధులు: దేశ సరిహద్దుల రక్షణ: చైనా, పాకిస్తాన్ వంటి దేశాలతో ఉన్న సరిహద్దులను కాపాడటం, ఆపరేషన్లు: ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు, శాంతి స్థాపన ఆపరేషన్లు మొదలైనవి. దేశాంతర సహాయక చర్యలు: ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం. ప్రత్యేక దళాలు: పారా కమాండోలు, మౌంటెన్ స్ట్రైకర్స్ వంటి ప్రత్యేక దళాలు కూడా పదాతి దళంలోనే ఉంటాయి. పదాతి దళం యొక్క ప్రత్యేకతలు: విస్తృత శిక్షణ: పదాతి సైనికులు అన్ని రకాల పరిస్థితులలో యుద్ధం చేయడానికి శిక్షణ పొందుతారు.

ఆధునిక ఆయుధాలు: వీరికి తుపాకులు, గ్రెనేడ్ లాంచర్లు, రాకెట్ లాంచర్లు వంటి ఆధునిక ఆయుధాలు అందుబాటులో ఉంటాయి. ధైర్యం మరియు నిబద్ధత: దేశం కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉండే ధైర్యం మరియు నిబద్ధత వీరి ప్రత్యేకత. నిర్ధారణ: భారత పదాతి దళం దేశం యొక్క గర్వం. వీరు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్నారు. వారికి మనం ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్షతో అమరుడైన జతీంద్ర నాథ్

## అక్టోబర్ 27...జతీంద్ర నాథ్ దాస్ జయంతి

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో త్యాగధనులు లక్ష్య సాధన కోసం ఆత్మార్పణం గావించారు. ఆలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తాడు జతీంద్ర నాథ్ దాస్. 1929లో 25 ఏళ్ల చిన్న వయస్సులో రాజకీయ ఖైదీల హక్కుల కోసం 63 రోజుల నిరాహార దీక్ష కొనసాగించి ప్రాణ త్యాగం చేసి అమరుడు అయినాడు జతీంద్ర. జతీంద్రనాథ్ దాస్ (27 అక్టోబర్ 1904 %–% 13 సెప్టెంబర్ 1929) స్ఫూర్తిదాయక స్వాతంత్ర్య సమర యోధుడు, మానవ హక్కుల కార్యకర్త, విప్లవ వీరుడు. కలకత్తాలో 1904 అక్టోబర్ 36న జన్మించాడు. చిన్నవయసు లోనే బెంగాల్లోని అనుశీలన్ సమితి అనే విప్లవ సంస్థ (20వ శతాబ్దపు భారతీయ విప్లవ సంస్థ)లో చేరాడు. భగత్ సింగ్, హిందుస్థాన్ రిపబ్లికన్ సోషలిస్ట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పనిచేశాడు. 17 ఏళ్ల వయసులో గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణో ద్యమంలో కూడా పాల్గొన్నాడు. కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజిలో బి.ఎ.చదివే సమయంలో 1925 నవంబరులో రాజకీయ కార్యకలాపాల కారణంగా అరెస్ట్ అయ్యి జైలులో ఉన్నాడు. అక్కడ రాజకీయ ఖైదీలపట్ల చూపుతున్న దురుసు ప్రవర్తనకు నిరసనగా నిరాహారదీక్ష చేపట్టాడు. 20రోజుల నిరాహార దీక్ష తరువాత జైలు సూపరింటెండెంట్ క్షమాపణ కోరడంతో దీక్ష విరమించాడు. దేశంలోని అన్ని ప్రాంతాలనుండి విప్లవ కారులు బాంబుల తయారీకి ఆయన్ను సంప్రదించేవారు. సచీంద్రనాథ్ సన్యాల్ వద్ద బాంబులను తయారు చేయడం నేర్చు కున్నాడు.. భగత్ సింగ్, మరికొందరు విప్లవ వీరులకు బాంబులను తయారు చేశాడు. ఆయన విప్లవ కార్యకలాపాల కారణంగా ఆయనను 1929 జూన్ 14న అరెస్ట్ చేసి లాహోర్ జైలులో పెట్టారు. లాహోర్




జైలులో భారతీయ ఖైదీల పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది. వారు అనేక రోజుల పాటు ఉతకని, మాసిన దుస్తులను ధరించవలసి వచ్చేది. వంటశాలలో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతూ ఆహార పదార్థాలను తినడానికి హానికరంగా మార్చేవి. భారతీయ ఖైదీలకు వార్తా పత్రికలను, వ్రాసుకోవడానికి కాగితాలు ఇచ్చేవారు కాదు. కానీ అదే జైలులో బ్రిటిష్ ఖైదీల పరిస్థితి దీనికి భిన్నంగా పక్షపాతంగా ఉండేది. జతీంద్ర నాథ్ పరిస్థితులను గమనించి యూరోపియన్ ఖైదీలకు సమానంగా భారతీయ ఖైదీలకు సదుపాయాలను కల్పించాలని కోరుతూ కొందరు విప్లవ కారులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆమరణ నిరాహార దీక్ష 1929 జూలై 13 న ప్రారంభమై 63 రోజులపాటు కొనసాగింది. జైలు అధికారులు బలవంతంగా దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నించారు. చివరకు జైలు కమిటీ ఆయనను బేషరతుగా విడుదల చేయాలని సిఫారసు చేసింది. కానీ ప్రభుత్వం దానిని త్రోసి పుచ్చుతూ బెయిల్ మీద విడుదల కావచ్చని సూచించింది. జతీంద్ర నాథ్ దాస్ భగత్ సింగ్, ఇతర స్వాతంత్ర్య సమరయోధులు కూడా లాహోర్ సెంట్రల్ జైలులో ఈ నిరాహార దీక్ష కొనసాగించారు. జతీంద్ర దాస్ బ్రిటిష్ అధికారులచే దౌర్జన్యాలు, కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఫలితంగా అనారోగ్యం ఆవహించింది. ఊపిరితిత్తులకు హాని కలిగింది. పక్షవాతం శరీర భాగాలకు వ్యాపించడం ప్రారంభించింది. అయినప్పటికీ ఆయన నిరాహార దీక్ష కొనసాగించాడు. అలా ఆయన 1929, సెప్టెంబరు 13వ తేదీన తుది శ్వాస విడిచాడు. విప్లవ వనిత దుర్గావతి దేవి నేతృత్వంలో ఆయన అంతిమ యాత్ర లాహోర్ నుండి కలకత్తా వరకు రైలులో కొనసాగింది. వేలాది మంది శ్రద్ధాంజలి ఘటించడానికి రైల్వే స్టేషన్లకు తరలి వచ్చారు. హౌరా రైల్వే స్టేషన్‌లో శవపేటికను సుభాష్ చంద్రబోస్ స్వీకరించి శవయాత్రకు నేతృత్వం వహించాడు. కలకత్తాలో రెండు మైళ్ళ పొడుగున ప్రజలు బారులు తీరి ఆయనకు తుది వీడ్కోలు చెప్పారు. జతిన్ దాస్ నిరాహార దీక్ష బ్రిటిష్ పాలకుల అక్రమ నిర్బంధాలపై ప్రతిఘటనలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది. సుభాష్ చంద్రబోస్ ఆ త్యాగశీలిని "భారత దేశపు యువ దధీచి"గా లక్ష్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పురాతన భారతీయ ఋషిగా అభివర్ణించాడు. 2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" సినిమాలో జతిన్ దాస్ పాత్రను అమితాబ్ భట్టాచార్జీ పోషించాడు.

# అణచివేతకు వ్యతిరేకంగా అగ్నిజ్వాలగా మారిన కొమురం భీం

తెలంగాణ భూమి విప్లవ చరిత్రలో అమరమైన పుటగా నిలిచిపోయిన పేరు కొమురం భీం. నిజాం పాలనలో గిరిజనులపై జరిగిన దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన సాయుధ పోరాటం తెలంగాణ విముక్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. గిరిజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, స్వతంత్ర జీవనం కోసం ప్రాణాలు అర్పించిన ఈ మహనీయుడు కేవలం ఒక వ్యక్తి కాదుఆయన ఒక ఆలోచన, ఒక విప్లవం, ఒక చరిత్ర. తెలంగాణ అరణ్యాల నుండి ఉద్భవించిన ఈ అగ్ని జ్వాలా వీరుడు దోపిడీ పాలకుల దమనానికి ఎదురు నిలిచి, గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపిన మహా యోధుడు. 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా)లోని సంకేపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన కొమురం చిన్ను, సోంబాయి దంపతులకు జన్మించాడు భీం. చిన్ననాటి నుంచే ఆయన ప్రకృతితో మమేకమై, అడవుల్లో వేటాడుతూ, వాగులలో ఈదుతూ, చెట్ల నీడలో జీవిస్తూ పెరిగాడు. పాఠశాల విద్యకు దూరమైనా, జీవిత పాఠాలను ప్రకృతి నుంచి నేర్చుకున్నాడు. ఆయనకు అక్షర జ్ఞానం లేకపోయినా, అన్యాయం గుర్తించగల వివేకం, సమానత్వం కోసం తపన, స్వేచ్ఛా స్ఫూర్తి సహజసిద్ధంగా లభించాయి.ఆ కాలంలో తెలంగాణ నిజాం పాలన కింద గిరిజనుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. అడవులే వారి జీవనాధారం, భూములే వారి ఆశ్రయం అయినా, ఆ భూములపై హక్కు వారికే లేకుండా పోయింది. పటేలు, దేస్‌ముఖ్‌లు, దొరలు పేరుతో ఉన్న భూస్వాములు గిరిజనులపై అత్యాచార పాలన సాగించారు. అడవిలో వేటాడినా పన్ను, చెట్లు నరికి వాడినా జరిమానా, పొలం పండించినా కాజేయడం వంటి దమనకాండ కొనసాగింది. నిజాం ప్రభుత్వ అధికారులు, అటవీశాఖ సిబ్బంది గిరిజనులను అణచి వేయడం సాధారణమై పోయింది. భీం తండ్రి చుక్కు ఒకసారి అటవీ అధికారుల అన్యాయానికి ప్రతిఘటించడంతో దారుణంగా హతమయ్యాడు. ఆ సంఘటన బాల భీం మనసులో అణచివేతకు వ్యతిరేకంగా అగ్నికణాన్ని నింపింది.తండ్రి మరణం తర్వాత కుటుంబం సర్దాపూర్ ప్రాంతానికి వలస వెళ్ళింది. అక్కడ భీం శ్రమజీవిగా పని చేస్తూ సామాజిక అన్యాయాల్ని దగ్గరగా చూశాడు. ఇతర గిరిజన తెగలతో పరిచయం పెంచుకుని వారి బాధలు తెలుసుకున్నాడు. కొద్ది కాలం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దులలోని చండా ప్రాంతంలో కూలీగా పనిచేసినప్పుడు, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవ వీరుల త్యాగాల కథలు విని ఆయన మనసు మిన్నంటింది. 'మన జాతి స్వతంత్రంగా జీవించాలంటే పోరాటమే మార్గం' అని నిశ్చయించాడు. ఆ నిశ్చయమే తరువాత గిరిజన చరిత్రలో నూతన దశకు నాంది పలికింది.భీం తన జాతి ప్రజల్ని చైతన్య పరచడం ప్రారంభించాడు. అడవుల్లో గిరిజన గ్రామాలను తిరుగుతూ "మన భూమి మనదే, మన అడవి మనదే, మన నీరు మనదే" అని నినదించాడు. ఈ నినాదం తరువాత "జల, జంగల్, జమీన్" అనే మహోన్నత సూత్రంగా పరిణమించింది. ఇది కేవలం మూడు పదాల నినాదం కాదు ు గిరిజనుల జీవన సారాంశం. నీరు, అడవి, భూమి ు ఈ మూడు లేకుంటే వారి జీవితం అసంభవం. ఈ వనరులపైనే వారికి హక్కు ఉండాలని ఆయన బలంగా ప్రతిపాదించాడు. ఈ భావజాలం నేటికీ భారత గిరిజన ఉద్యమాలకు మూల స్తంభంగా నిలిచింది.భీం అణచివేతకు ప్రతిస్పందనగా గెరిల్లా విధానంలో పోరాటాన్ని రూపుదిద్దాడు. చిన్న చిన్న దళాలను ఏర్పరచి అడవుల్లో శిక్షణ ఇచ్చి ఆయుధ దళాలుగా తయారు చేశాడు. ఈ దళాలు నిజాం సైన్యంపై ఆకస్మిక దాడులు చేసి, పటేలు%–%దేస్‌ముఖ్‌లను భయభ్రాంతులకు గురి చేశాయి. భీం లక్ష్యం కేవలం ప్రతీకారం కాదు ు స్వయం పాలన. గిరిజనులు తమ గ్రామాలను తామే పాలించాలి, చట్టాలు తామే రూపొందించాలి, ఇతరుల అధికారం అంగీకరించరాదని ఆయన నినదించాడు. ఆయన 12 గ్రామాలను స్వయం పాలనకు చేర్చి స్థానిక ప్రజల చేత న్యాయ వ్యవస్థను నడిపించాడు. ఈ చర్య నిజాం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. 1940లో నిజాం ప్రభుత్వం ఆయన ఉద్యమాన్ని అణచివేయాలని తాలూక్దార్ అబ్దుల్ సత్తార్ నాయకత్వంలో సైన్యాన్ని పంపింది. అక్టోబర్ 27న జోడేఘాట్ అరణ్యంలో భీం దళాలు మరియు నిజాం సైన్యం మధ్య భీకర యుద్ధం జరిగింది. గంటల కొద్దీ సాగిన ఆ ఘర్షణలో గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. చివరికి భీం స్థానం ద్రోహం వల్ల బహిర్గతమైంది. సైన్యం చుట్టుముట్టి కాల్పులు జరపగా భీం వీరమరణం పొందాడు. ఆయన వయస్సు కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు.



కానీ ఆ రోజు ఆయన రక్తం జోడేఘాట్ నేలలో కలిసిన క్షణం నుండి తెలంగాణ గిరిజన చైతన్యం నిత్య జ్వాలగా వెలిగింది.భీం మరణం తర్వాత గోండు తెగ ప్రజలు ఆయనను దేవుడిగా ఆరాధించడం ప్రారంభించారు. ఆయనను "భీమల్ పెన్"గా పూజిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం ఆయన పేరుతో "కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా" ఏర్పరచి, జోడేఘాట్‌లో స్మారక స్థూపం, మ్యూజియం నిర్మించింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం తెలంగాణ గౌరవ చిహ్నంగా నిలిచింది. పాఠ్యపుస్తకాల్లో ఆయన కథ చేర్చబడడం, గిరిజన చైతన్య స్ఫూర్తిగా బోధించబడడం ఆయన వారసత్వానికి నిదర్శనం. కొమురం భీం తత్వం సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, పర్యావరణ పరిరక్షణ అనే మూడు ఆధారాలపై నిలిచింది. ఆయన పోరాటం కేవలం దోపిడీ పాలనకు వ్యతిరేకం మాత్రమే కాదు, అది ప్రకృతి హక్కుల పరిరక్షణ యుద్ధం కూడా. నేటి ఆధునిక చట్టాలు ు భూ హక్కుల చట్టం, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్, పర్యావరణ సంరక్షణ చట్టాలు ు ఈ ఆలోచనల నుంచే ఉద్భవించినవని చెప్పవచ్చు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఉద్యమానికీ, రైతాంగ పోరాటాలకీ పునాది అయ్యాయి.సమాజంలోని ప్రతి అణగారిన వర్గానికీ భీం జీవితం ఒక పాఠం. స్వతంత్రం కోసం, గౌరవం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయకూడదని ఆయన చూపించారు. ఆయన త్యాగం మనకు గుర్తుచేస్తుంది ు హక్కుల కోసం పోరాటం అనేది నేరం కాదుబీ అది మనిషి జీవితానికి అర్థం ఇచ్చే ధర్మయుద్ధం. కొమురం భీం శరీరం నిజాం సైన్య బుల్లెట్లతో మట్టిలో కలిసినా, ఆయన ఆత్మ తెలంగాణ పర్వతాల్లో, గిరిజన గుండెల్లో, జల జంగల్ జమీన్ అనే ప్రతిధ్వనిలో చిరస్థాయిగా మారిపోయింది.

# పాగుంట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బిజెపి ఎంపీ డీకే అరుణ



గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కె.టి.దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రోజు ఎంపీ డీకే అరుణ స్వామి వారిని దర్శించుకున్ని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికిన ఈ ఓ పురేందేర్, ఆలయ అర్చకులు ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ స్వయంభు పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలంతా సుఖిక్షంగా ఉండి పాడిపంటలు సక్రమంగా పండి ప్రజలంతా సుఖిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మీర్జా పురం రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ అయ్యా,బిజెవైయం జిల్లా అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు దరూరు కిష్టన్న,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి,శ్రీపాద రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణం రాజు, చిత్తారి కిరణ్, ఎర్ర భీమ్ రెడ్డి,మైలగడ్డ రాములు ,సూర్యకాంత్ రెడ్డి,బాబు రెడ్డి, దేవేందర్ రెడ్డి ,అశోక్, కృష్ణ కాంత్ గోవిందు, నర్సిరెడ్డి, ఉ మిత్యాల కర్రెప్ప, రంగాపురం కృష్ణ, వచ్చా నాయక్ నాగిరెడ్డి ముంగిలి విరేష్ అంపిరెడ్డి ఈరన్న వెంకటాపురం గోవింద, కొండయ్య దాసరి వెంకటప్ప పాల్గొన్నారు..

# మధ్యాహ్నం భోజనం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



మరికల్ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం జిల్లా అధ్యక్షులు ఈ వెంకటేష్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం బిల్లులు కోడిగుడ్ల బిల్లు 18 నెలలు అవుతుంది బిల్లు ఇవ్వడం లేదని జిల్లాలోని 1228 మంది కార్మికులు ఉన్నారని వాళ్లకు సరైన కాలంలో వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు ఇవ్వలేక ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులవ నీ చిన్న చూప్ చూస్తున్నారని ఒకవేళ స్పందించకుంటే ఈ నెల 31న డీఈవో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తామని వెంటనే ప్రభుత్వం స్పందించి బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ లక్ష్మమ్మ వెంకటమ్మ మాసన్న పాల్గొన్నారు

# నందిగామ పురుషోత్తమరావు ఆధ్వర్యంలో అన్నదానం



మధిర,అక్టోబర్, 26(వుదయం ప్రతినిధి): సూర్య భగవానుని ఆశీస్సులతో ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని మధిరలోని వైరా రోడ్డు నందు గల వనమా సూరి పెట్రోల్ బంకు వద్ద నందిగామ పురుషోత్తమరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. అన్నదాత బిజ్జాల నరసింహారావు భద్రమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నందిగామ పురుషోత్తం నందిగామ జగన్మోహన్‌రావు గారు,నందిగామ నీలిమ లక్ష్మి,యశ్వంత్, ఇరుకుళ్ళ సురేష్, వల్ల పోతు లీలావతి , వల్లపోతు ప్రసాద రావు,నేరెళ్ల శ్రీనివాన రావు,చెడే రామ కోటేశ్వరరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,కోన శ్రీనివాసరావు, కోన రాణి, కేతేపల్లి నతీష్ ,కాజాచక్రధరరావు ,ఇరుకుళ్ల శ్యామ్ సుందర్, కొంక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్**



హనుమకొండ, అక్టోబర్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్ స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహానామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, మేకల భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వావ్..నిస్వార్థ సేవకు సలాం.. 1000 రోజులుగా ఉచిత స్టడీ హాల్



నకిరేకల్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి ):నకిరేకల్ వాసవి కళాశాలలో లిటిల్ సోల్జర్స్, వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత స్టడీ హాల్ 1000 రోజులు పూర్తి చేసుకుంది. ఈ స్టడీ హాల్ లో ఇప్పటివరకు 500 పైగా ఉద్యోగార్థులు చదువుకున్నారని మరియు డీఎస్సీ, గురుకులాలు, గ్రూప్.4, నర్సులు, పోలీస్ కానిస్టేబుల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పోటీ పరీక్షల్లో 30 మందికి పైగా ఉద్యోగాలు సాధించటం చాలా సంతోషాన్ని ఇచ్చిందని నిర్వాహకులు బ్రహ్మదేవర నరేష్, కందగట్ల సందీప్ తెలిపారు. ఎటువంటి ఫీజు లేకుండా, పురుషులకు, మహిళలకు, వేరువేరుగా గదులతో నిర్వహిస్తున్నారు. చదువుకోవటానికి బుక్స్ కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు తెరిచే ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని తపనతో స్థోమతకు మించి హాస్టల్ లలో వేలల్లో డబ్బులు పెట్టి ఇబ్బంది పడుతున్నారు, చాలామందికి ఇంటి దగ్గర చదువుకోవడం అసౌకర్యం గా ఉంటుంది. వారికి అండగా ఉండాలని ఉద్దేశంతో వాసవి సేవా సమితి వారి గదులు నిరుపయోగంగా ఉన్నాయని తెలుసుకొని అట్టి గదులు మరమ్మత్తు చేసి 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. విశాలమైన ప్రాంగణం, చదువుకోడానికి ప్రశాంత వాతావరణ ఉంటుందని ఇక ముందు కూడా ఇలానే కొనసాగుతుంది అని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

# గండేడ్ మండలంలో రైస్ మిల్లు తనిఖీ



మహబూబ్నగర్ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదివారం గండీడ్ మండలం లో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ చేయడం జరిగింది. అక్కడ వర్షం నీరు నిలువ ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం చూసి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని డి ఇ ఓ ను ఆదేశించారు. అక్కడ దోమలు రాకుండా పరిసరాల ను శుభ్రం చేయాలని మండల పరిషత్ అధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే గండీడ్ మండలంలో గల రైస్ మిల్లులను తనిఖీ చేసిసి ఎంఆర్ డెలివరీ ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యంని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ బాలుర కళాశాలలో లైసెన్సడ్ సర్వేయర్లకు జరుగు వ్రాత పరీక్ష కేంద్రాని జిల్లా అధికారులు ఏ డి సర్వే కిషన్ రావు పీడీ హౌసింగ్ భాస్కర్ గారితో పరిశీలించడం జరిగింది.

# జిల్లా క్లబ్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



మహబూబ్నగర్ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఓటు వేసి తన ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అందరితో ఆత్మీయంగా మాట్లాడారు. క్లబ్ సభ్యులతో కలిసి ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు

# వైభవంగా కురుమూర్తి రాయుడి ఆభరణాల ఊరేగింపు



మహబూబ్నగర్,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజల కొంగుబంగారం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం ఆత్మకూరులోని ఎస్బీఐ బ్యాంకులో ఉన్న స్వామివారి స్వర్ణాభరణాల ఊరేగింపు వైభవంగా సాగింది. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అబ్బారాణాల ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రతినిధులతో పాటు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు అలంకార ఉత్సవం ఉంటుంది. రాత్రి 9 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి అశ్వవాహన సేవ ఉంటుందని అర్చకులు తెలిపారు.

# స్నేహ బంధం చాటిన ఆత్కూరు మిత్రులు

**- మిత్రుడి కుమార్తె భవిష్యత్తు కోసం రూ.50 వేల డిపాజిట్**

**- మిత్రుడి అకాల మరణంతో స్నేహితులందరూ ఒక్కటై అండగా నిలిచారు**



మధిర,అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): మధిర మండలం ఆత్కూరు గ్రామ నివాసి అరిగెల ప్రభాకర్ రావు ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉన్నదని తెలుసుకున్న ప్రభాకర్ రావు చిన్ననాటి స్నేహితులందరూ మమేకమై ప్రభాకర్ రావు చిన్న కుమార్తె పేరు మీద 50 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేసి ఆర్థిక సహకారంగా నిలిచారు.ప్రభాకర్రావు తో స్నేహపూర్వకంగా మెలిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ప్రభాకర్ రావు ఆ రోజుల్లో తన వంతు సహకారాల అందిస్తూ అందరికీ చేదోడు వాదోడుగా ఉండేవాడని, మిత్రుని అకాల మరణం తమను ఎంతో బాధించినదని స్నేహితులు వాపోయారు.

# మత్స్య కారులకు ఉచితంగా చేపపిల్లలు పంపిణీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఆదివారం రోజు గద్వాల పట్టణంలోని సంగాల చెరువు వద్ద మత్స్య కారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు ఎమ్మెల్యే చేతుల మీదుగా 2 లక్షల చేప పిల్లలను సంగాల రిజర్వాయర్ చెరువులో వదలడం జరిగినది ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వందశాతం రాయితీ పై మత్స్య కారులకు చేపపిల్లలను సరఫరా చేసిందన్నారు. రాష్ట్రంలో కుల వృత్తులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో నదులు, సముద్రాల శాతం తక్కువ అని అయినా ఉన్న నీటి వనరులనే సద్వినియోగం చేసుకుని చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అన్ని చెరువులను అభివృద్ధి చేసి చేపపిల్లలను పెంచేందుకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు మత్స్యకారులు రంగంపై ఆధారపడి జీవితానికి కుటుంబాలకు ఎంతో ఆనందంగా ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు కూడా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మత్స్యకారుల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి గద్వాల మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప , మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, పూడూరు కృష్ణ , నరహరి గౌడ్, శ్రీమన్నారాయణ, నాయకులు రిజ్వాన్, నాగులు యాదవ్ సుదర్శన్, యుగంధర్ గౌడ్, ధర్మ నాయుడు, మోబిన్, సంగాల నర్సింహులు, రామాంజనేయులు నాగేంద్ర , దౌలన్న లక్ష్మన్న, గాంధీ, గువ్వల గోపాల్ , రాజు మౌలిల్ ,మత్స్యకారుల జిల్లా అధికారి, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వెంకట్ రాములు, నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం పైప్లైన్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఆదివారం రోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు ఆర్ & ఆర్ సెంటర్ నందు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్లైన్ భూమి పూజ కార్యక్రమం ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు 30 లక్షల వ్యయంతో 90 వేలు లీటర్ల వాటర్ ట్యాంక్ పైప్లైన్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ర్యాలంపాడు గ్రామస్తులు మాజీ వైస్ ఎంపీపీ,ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలంపాడు ఆర్%ఒ%ఆర్ సెంటర్ నందు ఇంటి నిర్మాణంలో పనులు కొనసాగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఆర్ %ఒ% ఆర్ సెంటర్ నందు నివసించే ప్రజల కోసం అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. ప్రధానంగా తాగునీటి సౌకర్యం కొరకు మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేసి పైప్ లైవ్ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్లు అందించడం జరుగుతుంది. అందువలన ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా ముందుగా వాటర్ ట్యాంక్ నిర్మాణం పైప్లైన్ పనులను ప్రారంభించడం జరిగింది త్వరగా వాటర్ ట్యాంక్ నిర్మాణం పైప్లైన్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అన్ని సదుపాయాలను కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆర్ %ఒ% ఆర్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురవ హనుమంతు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యుగంధర్ గౌడ్, నాగులు యాదవ్, సంగాల నర్సింహులు, నాగన్న,హనుమంతు రెడ్డి,పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



మధిర,అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): వాసవి క్లబ్స్ వ్యవస్థాపకులు కేసి గుప్తా వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎజెండా మేరకు గ్రేటర్ వాసవి క్లబ్ మధిర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు గుప్త, రాణి దంపతుల ఆధ్వర్యంలో మధిరకు చెందిన నిస్సిహారణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వృద్ధులకు మానసిక వికలాంగులకు బియ్యం పప్పులు కూరగాయలు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు మాట్లాడుతూ నలుగురికి సేవ చేయాలనే సదుద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపించినటువంటి కేసు గుప్తా ఎంతోమందికి ఆదర్శనీయుడు ఆయన స్థాపించిన వాసవి క్లబ్ ద్వారా నేడు అనేక లక్షల మంది సేవా కార్యక్రమాలను విస్తృతంగా పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి ఇరుకుళ్ళ సురేష్, జిల్లా ఇన్చార్జి కేతేపల్లి సతీష్,పల్లపోతు ప్రసాదరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలరావు,దాచేపల్లి రాము,నేరెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పొరేట్ స్థాయి విద్య

**: ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్నగర్ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పోరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వచ్చింది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ నగరం, వడ్డెర బస్తీ లోని ప్రైవేట్ ఎలక్రికల్ టెక్నీషియన్స్ భవనంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ , ఎలక్ట్రికల్ షాప్స్ యాజమానుల అవగాహన సదస్సు జరిగింది . ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్ అన్నింట్లో ఫస్ట్ ఉండాలంటే విద్య, వైద్యం లో మనం ముందుండాలని అన్నారు. అందుకే తాను విద్య , వైద్యం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాను అని తెలిపారు. ఆర్థికంగా బలంగా లేనివారు ప్రభుత్వ విద్యాసంస్థలలో మీ పిల్లలను చేర్పించాలని వారికి మంచి విద్యను అందించే బాధ్యత తనదేనని ఆయన స్పష్టం చేశారు. ఏ ఆపద ఎక్కడినుంచి వస్తుందో తెలియదు. కాబట్టి ఆపద సమయంలో మనకు అండగా ఉండే మెడికల్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్లు పథకం ప్రజలను మభ్య పెట్టే పథకమని ఆయన ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. హోల్ సేల్ యాజమాన్యంతో మాట్లాడి కొత్తగా రిటేల్ షాపులు పెట్టకుండా కట్టడి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, అజ్మత్ అలి, మైత్రి యాదయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంజద్ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ నాయకులు వి.వెంకటాచారి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నార

# పాగుంట జాతర్లో జోరుగా వసూళ్ల దందా





గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం పాగుంట శ్రీ స్వయంబు శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి జాతర ( బ్రహ్మోస్సవాలు) 19 అక్టోబర్ మొదలుకొని 23 అక్టోబర్ వరకు స్వామి వారి బ్రహ్మోస్సవాలు నిర్విగ్నముగా జరిగాయి. బ్రహ్మోస్సవాలకు అయిదు రోజుల పాటు వ్యాపారం చేసుకొని వెళ్ళే చిరు వ్యాపారస్థులకు ఈ సంవస్సరం గండిపడిందని వర్షం పడి పూర్తిగా నష్టపోయామని వ్యాపారస్థులు అంటున్నారు.బ్రహ్మోస్సవాలు మొదలయిన మూడవ రోజు నుండి వర్షాలు పడుతుందటంతో ఆలయానికి భక్తుల రాకపోకలు తగ్గాయనిహౌఈ జాతరలో వ్యాపారం పూర్తిగా బ్రష్టు పట్టిందని ఒక వైపు వర్షం పడి దేవుడు నష్టపరిస్తే మరో వైపు కొంతమంది వారి స్వార్ధ బుద్ధి ప్రదర్శించారని వరి వల్ల ఇంకా పూర్తిగా నష్టపోయామని గోరుమన్నారు. వారి బాధలో వారు రోడ్డున పడి బాధలో ఉండగా వారికి మనోధైర్యానిహౌఇవ్వాల్సిన కొందరు వివిధ శాఖల అధికారులుహౌదర్జాగా మాముళ్లు వసూల్లు చేశారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతరలో దాధాపు 120కి పైగా రక రకాల అట వస్తువుల దుకానాలు తిను బండారాలు ఇలా ఎన్నో రకాల దుకాణాలు బొమ్మలు, మిఠాయి దుకానాలు మటన్ చికెన్ అమ్మకా లకోసం ప్రత్యేక గుడిసెల షెడ్ల దుకాణాలను వేసుకొని ఎన్నో ప్రాంతాల నుంచి వచ్చి వారి జీవన భృతి సాగిస్తుంటారు వారి జీవన భృతియే జాతర్లలో తడకల షెడ్లు వేసుకొని వ్యాపారం చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు అలాంటి వ్యాపారస్థులను వేదించి జలగల వలె రక్తం తాగుతున్నారని వ్యాపారస్థులు వాపోతున్నారు ఇలాంటి బ్రతుకు బ్రతికే బదులు కూలీ చేసుకుని బతకడం మేలంటున్న చిరు వ్యాపారులు.

ఒక్కొక్క దుకాణుదారుల నుంచి వివిధ శాఖల అధికారులు ఒక్కొక్క దుకాణానికి ఓ రేటు దర్జాగా వసూల్లు చేస్తూ ఒక్కో దుకాణం నుంచి 1000 నుంచి 2000 వరకు వివిధ శాఖల అధికారులు వసూళ్ల చేయడంతో చిరు వ్యాపారులు మనోవేధనకు గురవుతున్నారు వసూళ్లు చేసింది దేవాదాయ శాఖ...? లేక పోలీస్ శాఖ అనేది చెప్పడానికి వ్యాపారులు జంకుతున్నారు. మేము కాదంటూ మేము కాదని ఒకరిపై ఒకరు చెప్పుకొస్తున్నారు, ఎ అధికారి వసూలు చేస్తున్న సంగతి వ్యాపారస్థులు వారి భయానికి ఎవ్వరి పేరు చెప్పకుండా గోప్యంగా ఉంచుతున్నారు. బలవంతముగా అడిగితే వద్దులెండి మళ్ళీ మా బ్రతుకు దేరువు కరువవుతుందనిహౌభయపడుతున్న వ్యాపారస్థులు ఇలా డబ్బులు వసూళ్లు చేసింది నిజమే అని అంతా పాగుంట వెంకన్న స్వామి ఎ చూసుకుంటారని చిరు వ్యాపారులు చెబుతున్నారు. వెంకన్న స్వామి తేరు రోజున కురిసిన భారీ వర్షానికి చిరు వ్యాపారుల గుడారాలు దుకాణాలు కుప్పకూలాయని వర్షానికి దుకాణాలు ముద్దకావడంతో మిఠాయి, తినుబండారాల వస్తువులు నేలపాలయ్యాయనిహౌహౌమరుసటి రోజు అలాగే వాన పడటంతో వ్యాపారాలు పూర్తిగా దెబ్బితిన్నాయని ఇదంతా చూసిన ఆయా శాఖల అధికారులు తమకేమి పట్టన్నట్లు తమ మాముళ్లు తమకు ఇవ్వాలంటూ దర్జాగా వసూళ్లు చేశారట. జాతర్లో ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలైన హొటల్స్, కూల్ డ్రింక్స్ , స్వీట్ షాప్స్, రంగుల రాట్నాలు, మటన్ షాపులకు విద్యుత్ వినియోగం తప్పనిసరి అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖహౌహౌఅధికారులు విద్యుత్ వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు వేశారంటా. ఒక్కో షాపుకు 300 నుంచి 2000 వరకు విద్యుత్ శాఖ అధికారులు సైతం వసూళ్లు చేశారంటా. ఇలా ఎవరికి తోచినంతా వారు దోచుకుంటు పోయారే కాని వర్షాలకు వ్యాపారాలు లేక పెట్టిన పెట్టుబడులు రాక చిరువ్యాపారుల కష్టాలకు అధికారులు కొంచం కానీ కనికరించలేదంటూ వ్యాపారస్థులు భోరుమన్నారు. జాతర్లో ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు తైబజార్ మాదిరిగా కనీస రుసుము దేవాదయ శాఖకు చెల్లించాల్సి ఉంటుందని కాని దేవాదయ శాఖతో పాటు పోలీస్, విద్యుత్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది వసూళ్లకు పాల్పడటంపై చిరు వ్యాపారులు మండిపడుతున్నారు. దీనిపై ఆయా శాఖల అధికారులు వివరణ కోరగా జాతర్లో వెలసిన దుకాణాదారుల నుంచి ఏ రకమైన రుసుము వసూళ్లు చేయలేదని, ఎవరైన వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని అన్నారు. ఇప్పుడైనా కలెక్టర్ స్పందించి ప్రస్తుతము ఇంకా ఉన్న వ్యాపారస్థులకైనా న్యాయం జరిగే విధంగా కలెక్టర్ చూడాలని వ్యాపారస్థులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, న్యాయమైన కోరికలు ప్రభుత్వం

♦ వెంటనే నెరవేర్చాలి...
♦ టీఎన్జీవో అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్...




నాగర్ కర్నూల్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి) : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టిఎన్జీవో యూనియన్) నాగర్ కర్నూల్ జిల్లా,నూతనంగా ఎన్నికై మొదటి జిల్లా కార్యవర్గ సమావేశం,కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఆదివారం నాడు నిర్వహించననది.ఈ సమావేశంలో సభాధ్యక్షులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కార్యదర్శి ఎండి షర్ఫుద్దీన్, మాట్లాడుతూ నూతనంగా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో సహకరించిన కేంద్ర సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్యోగుల యొక్క సమస్యలకై టీఎన్జీవో యూనియన్ ఎల్లవేళలా పాటుపడుతుందని, వివిధ శాఖల సమస్యలపై చర్చించి, రాష్ట్ర కార్యవర్గం సహకారంతో పరిష్కరించడానికి పాటుపడతామని తెలియజేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల యొక్క న్యాయమైన 5డి.ఎలు, పిఆర్సి ని ,సిపిఎస్ రద్దు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సమస్యలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ట్రెజరర్ వై.బాలరాజు ,అసోసియేట్ ప్రెసిడెంట్ పున్నారెడ్డి ,మహిళా నాయకులు అరుణాదేవి, శివ రత్నమ్మ,పద్మ,శోభరాణి మరియు జిల్లా కార్యవర్గము రాములు, కరీముద్దీన్,రాజ్ కుమార్, కోట్రబాలాజీ, మల్లేష్, అల్లాజి, శ్రీను,అమరేశ్వర్, రెడ్డి రామ్,తదితరులు, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ కుమార్, కళ్యాణ్ , సురేష్, గణేష్, ప్రమోద్, హనుమంతు,రామాంజనేయులు వివిధ శాఖల ఉద్యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

♦ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచన



అశ్వరావుపేట అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట మండల పరిధిలో విస్తృత పర్యటన చేపట్టారు. ప్రజలతో మమేకమవుతూ పలు అభివృద్ధి పనుల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎమ్మెల్యే మొదట ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి లబ్ధిదారు తమ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయడం అత్యవసరం. నిధుల జాప్యం లేదా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే మండల అధికారులను సంప్రదించాలి" అని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబం తలదాచుకునే ఇల్లు కలిగి ఉండాలనే దృష్టితో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. అందుకే అధికారులు, ప్రజలు కలిసి సమయానికి పనులు పూర్తి చేయాలి. ఏ క్షేత్ర స్థాయిలోనైనా నిర్లక్ష్యం ఉండకూడదు" అని స్పష్టం చేశారు. తదనంతరం ఆయన ఉసిర్లగూడెం మరియు వినాయకపురం గ్రామాల్లో జరిగిన వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. స్థానికులు ప్రస్తుత గ్రామాభివృద్ధి అంశాలను ప్రస్తావించగా, ఎమ్మెల్యే జారే సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తరువాత దొంతికుంట గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణం, ప్రాంగణ అభివృద్ధి విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. పర్యటన మొత్తంలో జారే ఆదినారాయణ ప్రజలతో మాట్లాడుతూ,అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదుబీ ప్రతి కుటుంబం సంతోషంగా, భద్రంగా జీవించే పరిస్థితి సృష్టించడం కూడా అభివృద్ధే. ప్రజలతో సమీపంగా ఉండి సమస్యలను తెలుసుకోవడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతం చేయండి

♦ ప్రిన్సిపల్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి. రాములు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి) :జిల్లా లోని బిజినపల్లి మండలంలోని పాలెం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈనెల 28 మంగళవారం రోజు రీసెర్చ్ మెథడాలజీ పై ఒకరోజు జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించబడుతుందని

ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు అధ్యాపకులు, విద్యావేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వర్క్ షాప్ కు సంబంధించిన కరపత్రం ను కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులతో కలిసి విడుదల చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ గణితం, కామర్స్ మరియు ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని తెలిపారు.ఈ వర్క్‌షాప్ లో పాల్గొనేవారికి ఉన్నత నాణ్యత గల విద్యా మరియు శాస్త్రీయ పరిశోధనలు చేయడానికి అవసరమైన జ్ఞానం,పద్ధతులు,సాధనాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ వేదిక ద్వారా అధ్యాపకులు, పరిశోధన పండితులు మరియు పీజీ విద్యార్థులలో బలమైన పరిశోధన సంస్కృతిని ప్రోత్సహించ బడుతుందని పేర్కొన్నారు.విభిన్న రంగాల ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధన నిపుణులు మరియు అభ్యాసకులు తమ అనుభవాలు, నైపుణ్యాలు పంచుకునే వేదికగా ఈ వర్క్ షాప్ నిలుస్తుందని తెలిపారు.వర్క్‌షాప్‌లో పాల్గొనేవారు పరిశోధన రూపకల్పన, డేటా సేకరణ పద్ధతులు,గణాంక విశ్లేషణ,ఫలితాల వివరణ,కాపీరైట్ %ఽ% నైతిక అంశాలు, పరిశోధన రచన మరియు




సూచనల కోసం డిజిటల్ సాధనాల వినియోగం వంటి అంశాలపై అవగాహన పొందుతారని వివరించారు.ఇంటరాక్టివ్ సెషన్లు, చర్చలు మరియు ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ల ద్వారా పాల్గొనేవారిలో విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక సామర్థ్యం, పరిశోధన ఖచ్చితత్వం వంటి నైపుణ్యాలు పెంపొందుతాయని డాక్టర్ పి. రాములు విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యార్థులు మరియు అధ్యాపకులు క్రింది లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు: %https://forms.gle/1yb24iWoJ8s2ruRi%9. మరిన్ని వివరాలకు 9866266010 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రమేష్, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాశ్ బాబు, రాములు, నరసింహ, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉపాధికి సత్యసాయి శిక్షణలు తోడ్పాటు

♦ సత్యసాయి ఉచిత టైలరింగ్,మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ ప్రారంభం
♦ శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీం మురళి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ మరియు సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ మగ్గం వర్క్ జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ ప్రారంభ కార్యక్రమాన్ని శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీం మురళి ఆదివారం నాడు సత్యసాయి మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా స్వయంగా వారి హస్తాలతో 30 మార్చ్ 1979 సంవత్సరంలో షిరిడి సాయినాథ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. స్వామివారి దర్శించిన స్థలంలో మహిళలకు ఉపాధి శిక్షణ పొందుట ద్వారా సామాజికంలో గొప్ప సేవా తత్వవ్రతలు మీలోన ప్రజ్వలిస్తాయని అన్నారు. సుశిక్షితులైన మహిళ శిక్షకురాలుచే 45 రోజుల పాటు మహిళలు ధరించే వస్త్రాల తయారీలో టైలరింగ్ శిక్షణ మరియు జూట్ బ్యాగుల కుట్టుటలో శిక్షణ పొందుటలో 66 మంది ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా నవ సమాజంలో మహిళలు ధరిస్తున్న ప్రత్యేక మగ్గం వర్క్ మరియు జూట్ బ్యాగుల కుట్టుట శిక్షణలో 34 మందికి ప్రత్యేకంగా శిక్షణను సుమలత ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత దిశగా శిక్షణలు సంపూర్ణంగా



పొంది, ఆర్థికంగా సంపాదించి తమ కుటుంబ పోషణలో జీవించాలని ఆయన అన్నారు. శిక్షణ సమయంలో మహిళలకు ఉచితంగా వసతి భోజనం ఏర్పాటు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కార్యదర్శి ఏలిమే ఈశ్వరయ్య, రాష్ట్ర సభ్యులు వి.బాలకృష్ణ, మిడిదొడ్డి సువర్ణ, టైలరింగ్ శిక్షకురాలు సుమలత, రంగారావు, పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ,సత్యసాయి సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

- మీ రక్త దానంతో ఎంతోమంది ప్రాణాలకు ఊపిరి పోస్తుంది
- యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి
- నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి
- యువశక్తి యువజన సంఘం నిత్యం సేవా భావంతో ముందుకు సాగుతుంది
- రక్తం దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్

చిట్యాల అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఆదివారం యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కీ.శే సిలివేరు చంద్రశేఖర్, కీ.శే కంబాలపల్లి నరేష్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ప్రమాద సమయాల్లో ఎంతో మందికి రక్తం అవసరం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా అలాంటి వారికి సహాయపడుతుందని అన్నారు. యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి అని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి యువజన సంఘం కి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం సభ్యుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాగా నల్లగొండ అపర్ణ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది



రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి మద్దిమధు, కార్యనిర్వహక అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కోశాధికారులు సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి ఉపేందర్, సభ్యులు ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఎరుకొండ వెంకటేష్, సిలివేరు రిశ్వంత్, యాదాసు రామ్,బోడిగే శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైసింగ్ 2047 సమిష్టిగా సాధిద్దాం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎ ఎం సి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పి.) కె.వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో ననంబర్ 1 స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను పరుస్తుందని, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర రామాలయం ప్రాంగణంలో పురాతన రాయి

♦ రాయిని పరిశీలించిన పురావస్తు శాస్త్రజ్ఞులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి.

♦ సుమారు 5 కోట్ల సంవత్సరాలు వయసు ఉన్న దారుశిలాజంగా గుర్తించిన పురావస్తు శాస్త్రజ్ఞులు శివనాగిరెడ్డి.

♦ శిలను విస్తృత పరిశీలన కోసం హైదరాబాద్ ల్యాబ్ కు పంపిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ.



మధిర,అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): మధిర రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రామాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు ఆలయ కమిటీ, పట్టణ ప్రముఖులు, రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఆలయాన్ని పునర్నిర్మానంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ వాస్తు శిల్పి అమరావతి బుద్ధ విహార సీఈవో తెలంగాణ రాష్ట్ర నాగార్జున బుద్ధవనం ప్రాజెక్ట్ మాజీ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మధిర రైల్వే రామాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక పురాతన రాయిని ఆయన పరిశీలించారు. ఆ రాయి సుమారు ఐదు కోట్ల సంవత్సరాల వయసు ఉంటుందని, దానిని దారుశిలజంగా అంటారని ఆయన వివరించారు. అతి పురాతనమైన ఈ రాయిని విస్తృత పరిశీలన కోసం హైదరాబాదుకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన మధిర రైల్వే రామలయం వద్ద ఐదు కోట్ల సంవత్సరాల వయసు కలిగిన రాయి కనిపించడం పట్ల ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కోనా జనార్దన రావు, మల్లాది వాసు,సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకట రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు,కటికల సీతారాం రెడ్డి, కర్నాటి రామారావు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ను, అభినందించిన

♦ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



దమ్మపేట అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): పద్మశ్రీ ఐవి సుబ్బారావు రైతు నేస్తం అవార్డును అందుకున్న ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆయిల్ ఫెడ్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. శంషాబాద్ లో ఆదివారం స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ భాగాల్లో రాణిస్తున్న ఆయా వ్యక్తులు గాను ఈ అవార్డును అందించనున్నారు. తెలంగాణలో ఆయిల్ ఫామ్ పంట విస్తీర్ణం కోసం మరియు ఆయిల్ ఫామ్ రైతులకు ప్రభుత్వ పరంగా కలిగే ప్రయోజనాల కొరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కూడా కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగా అవార్డును అందుకున్న ఆలపాటిని మంత్రి తుమ్మల తో పాటు ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్ రైతులు, తుమ్మల అభిమానులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కె.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, కాసాని ప్రసాద్, సొసైటీ చైర్మన్ ఏ ల్లి న రాఘవరావు, అభినందనలు తెలిపారు.

# రైతుసదస్సు,మెగా హెల్త్ క్యాంపును భారీగా తరలి వెళ్లిన వెలమ బంధువులు

♦ మండల బాధ్యులు తక్కలపల్లి, పల్లెల్ల.



ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): హనుమకొండ హంటర్ రోడ్డులోని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు తక్కలపల్లి రవీందర్ రావు తోపాటు వెలమ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు,మెగా హెల్త్ క్యాంపుకు మండల కేంద్రంతోపాటు రాగంపేట, రంగాపురం, బుధరావుపేట, ధర్మరావుపేట గ్రామాల నుండి మండల వెలమ బాధ్యులు తక్కలపల్లి బాబురావు, పల్లెల్ల సోమేశ్వర్ రావుల ఆధ్వర్యంలో భారీగా వెలమ బంధువులు ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంపుకు భారీగా వెలబంధువులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల వెలమ బంధువులు పేరాల హరీష్ రావు, పొనుగోటి శ్రీనివాసరావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, తక్కలపల్లి సోమేశ్వర్ రావు, పల్లెపాటి సీతారామారావు, సింగరనేని రాజేశ్వర్ రావు, ఎర్రబెల్లి బలరాం, నారాయణరావు, వెంకన్న, పొడుపుగంటి మధుసూదన్ రావు, మల్యాల భరత్, ఓరుగంటి ప్రభాకర్, ఓరుగంటి సాగర్, ఓరుగంటి పుల్లయ్య, గ్రామ వెలమ సంఘం అధ్యక్షుడు డివిజన్ ఉపాధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు. ప్రధాన కార్యదర్శి అడ్దూరి మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు కత్తుల సంపత్ రావు, పల్లెపాటి సంపత్ రావు, కత్తుల వెంకటేశ్వర్ రావు, గౌరవ సభ్యులు పోల్సాని సంపత్ రావు, తక్కలపల్లి కరుణాకర్ రావు, నాగినేని వెంకటేశ్వర్ రావు, కత్తుల మాధవరావు, ఆరెల్లి రామచందర్ రావు, ఎర్రబెల్లి వసంతరావు తోపాటు వెలమ బంధువులు పాల్గొన్నారు.

# నడిగడ్డలో డికె.అరుణ అభివృద్ధిపై గద్వాల ఎమ్మెల్యే అరాచకంపై బహిరంగ సవాల్



గద్వాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని అధికార పార్టీలో ఉన్న నడిగడ్డ అభివృద్ధికి అమడదూరం పోయింది. ప్రణాళిక నాయకుడాని పయనమేటు రోడ్ల కోసం 316 కోట్లు అంటూ ఉదర గోడుతున్న మీరు ఏ పార్టీ తెల్వలని ఎమ్మెల్యేగా గత పన్నెండేళ్ళు అధికార పార్టీలలో ఉంటూ గతంలో బిఆర్ఎస్ ఇప్పుడేమో కాంగ్రెస్ లో కొనసాగుతూ అభివృద్ధి పై డ్రామాలు ఆడుతూ ప్రజలలో గందరగోళం సృష్టిస్తూ స్థానిక ఎన్నికల్లో మళ్ళీ గెలవాలని తప్పుడు మాటలు చెప్తూ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు కనిపిస్తుంది అని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయుల అన్నారు డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలను ఇప్పటి ప్రభుత్వంను నియోజకవర్గ రోడ్లపై ఒక్కరోజు కూడా వాటి పతిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వలకు మెమోరాండం, ఇవ్వకుండా నియోజకవర్గ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో, సమీక్ష నిర్వహించకుండా ఇక్కడి రోడ్ల స్థితిగతులు పై నివేదిక తయారు చేయకుండా 316 కోట్ల నీదులు వచ్చాయి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్నాయి. అని మీరెలా చెప్పగలుగుతున్నారు. మీరు గత 12 ఏళ్లుగా మీ నాయకులు బహిరంగ సభలకు వచ్చినప్పుడు బహిరంగా సభలు నిర్వహించి నప్పుడు మాత్రమే రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేసిది గద్వాల ప్రజలకు గుర్తుంది. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి 2023 శాసన సభ ఎన్నికల్లో కూడా మల్దకల్, ఐజ రోడ్డును తొందరతొందరగా పూర్తి చేసి ఓట్లు అడగాలని నాణ్యత లేని రోడ్లు వేసి ఓట్లెయించుకొని గెలిచి గత 2 ఏళ్లుగా ఆ రోడ్డును గాలికి వదిలేసిన చరిత్ర మీదే కదా ఎమ్మెల్యేగ మీరు చెప్తున్న అన్ని గ్రామాల రోడ్లు గెలిచి 2 ఏళ్ల కాలంలో మీకు వాటిని తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని కూడా గుర్తుకు రాలేదు. కానీ పూర్తి పనులు చేస్తామంటే ఎలా నమ్మాలి మీరు గతం లో ఎమ్మెల్యేగా ఓడిపోయి అధికార పార్టీలో ఉన్న మీరు బిఆర్ఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా 7 సంవత్సరాలు గడుస్తున్నా మీరు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు ఎన్ని తెచ్చారో, కేంద్ర ప్రభుత్వ నిధులు ఎన్ని వచ్చాయో మీరు శ్వేత పత్రం విడుదల చేయాలని బీజేపీ జిల్లా పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. మీరు చేస్తున్న ఎన్నికల జిమ్మిక్కులు,మీరు మీ అధికార దాహం కోసం పార్టీలు మారుతున్న తీరు ప్రజలు గమనిస్తున్నారు. మీరు గత10 ఏళ్లలో బిఆర్ఎస్ లో వున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారు.

# దాతలు సహకారంతో పేదలకు దుస్తులు వితరణ



మధిర అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి): పరోపకారం మహోద్యేయం మానవ సేవే భగవంతుని సేవ అంటూ పలువురు దయార్ధ హృదయులు, దాతలు ఆదివారం మధిర పట్టణంలో ఆజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర ) లంకా కొండయ్య తన గృహంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టల పంపిణీ కేంద్రానికి అనేక మంది దాతలు బట్టలు వితరణ చేసినారు. బట్టలు వితరణ చేసిన విశ్రాంత జీఎస్టీ ఉద్యోగి వేమూరి సునీల్ కుమార్,గుర్రంగోపాలకృష్ణ,వేమిరెడ్డి జగదీష్ రెడ్డి, కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్, బూర్లే సదా శివమూర్తి, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, దొడ్డ శ్రీనివాసరావు,గుర్రం రాము అనేక మంది మధిర ప్రాంత దాతలు సహృదయంతో కొండయ్య ఇంటి వద్దకు తీసుకొని వచ్చి ఇవ్వటం జరిగింది. కొండయ్యకు తెలియ చేస్తే కొండయ్య తమ సంస్థ వాలంటీర్ల ద్వారా తీసుకు వచ్చి నిరుపేదలకు అందజేస్తున్నారు.

# కదం తొక్కిన గులాబీ దండు

– ప్రతి ఊరూరా బి ఆర్ ఎస్ కార్యకర్త గులాబీ పతాకావిష్కరణ చేయండి మండల యువజన అధ్యక్షుడు వద్ది వెంకటేష్




అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 26:( వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలం లో ఆదివారం పలు పంచాయతీ లో విను వీధుల్లో గులాబీ సైన్యం కదం తొక్కింది.బి ఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండాల తో రెపరెపలాడింది. అబ్బుగూడెం,నర్సాపురం (రాజాపురం),గుంపెన, పెద్దిరెడ్డిగూడెం, గ్రామపంచాయతీల లో నిర్వహించిన గులాబీ జెండా పండుగ ఉత్సవంలా సాగింది. ఉద్యమ గుమ్మం గులాబీమయమైంది.ఆయా గ్రామాలలో గులాబీ శ్రేణులు నిర్వహించినా సమావేశాలతో సందడి నెలకొంది. గ్రామ గ్రామాన,వీధి వీధినా బి ఆర్ ఎస్ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.గ్రామాల్లో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యాచరణ రూపొందించారు.బి ఆర్ ఎస్ జెండా పండుగ కార్యకర్తలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.పార్టీ కోసం సైనికుల్లా పని చేస్తామని కార్యకర్తలు మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో నర్స రెడ్డి,చెన్న రెడ్డి,లక్ష్మణరావు,శ్రీనివాస్ రెడ్డి,రాములు,మిషన్ శ్రీను,ప్రసాద్,వెంకటేష్ రావు, మామిళపల్లి రామరావు, సన్నేపల్లి సుధాకర్,జూపల్లి కిరణ్ కుమార్,షేక్ అజీమ్,రాహిమత్ పాషా సుధీర్,చిరంజీవి,వెంకటేశ్వ రావు,మనోజ్,సురేష్,బాజీ, గాలిబ్,సుభాని,ఆశు , శ్రీనివాసరావు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# సత్తుపల్లిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి ) :సత్తుపల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా పట్టణ కోశాధికారి వేదుల నాగు, సలాది మాణిక్యాలరావు ని, బేతి యాలాద్రి, లోకాల రాజేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకులు కోనేరు శ్రీనివాసరావు నాని దశాదిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్నారు, 104 ఉద్యోగి పోతురాజు సుబ్రహ్మణ్యం పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టౌన్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, జనరల్ సెక్రటరీ మల్లూరు అంకంరాజు, చంద్ పాషా, అద్దంకి అనిల్, నరుకుల్లా శ్రీను, అమరవరపు కృష్ణారావు, పర్వతనేని వేణు, నడ్డి ఆనంద్ రావు, చింతల సత్యనారాయణ, మరికంటి శ్రీను, మీదే శ్రీను, షేక్ బాబు తదితరులున్నారు.

# పెద్దవంగర నుతన ఎస్సైగా ప్రమోద్ కుమార్‌హో



పెద్దవంగర, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): పెద్దవంగర నుతన ఎస్సైగా సీహెచ్ ప్రమోద్ కుమార్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన వరంగల్ సీసీఎస్ లో పని చేస్తూ, బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన క్రాంతి కిరణ్ కేసముద్రం పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు. నూతన ఎస్సై కి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు లింగయ్య, వెంకటయ్య, రమేష్, మోషిన్, అనిత, కళ్యాణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఖమ్మం 1వ పట్టణం 39వ డివిజన్ లో పర్యటించిన బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి



ఖమ్మం ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం పర్యటన లో భాగంగా ఆదివారం స్థానిక 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన బీజేపీ తెలంగాణా రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అతిధులుగా 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పాలేపు రాము ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశీ జాగరణ లో భాగంగా చేతి వృత్తి నిపుణులను కలవటం జరిగింది . దేశ ప్రజలందరూ కేవలం స్వదేశీ వస్తువులనే వాడాలి దేశ ఆర్థికవ్యవస్థను రాబోవురోజుల్లో అగ్రగామిగా ఉండాలని పెద్దలు వ్యాఖ్యనించటం జరిగింది . అలాగే స్థానికంగా ఉన్న మేధర కాలనీ నందు చేతివృత్తుల వారిని కలిసి వారు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి వారిని సత్కరించుకోవటం జరిగింది . రాబోవు రోజుల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచన శక్తి ఉందని దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ వైపే చూస్తున్నారని తెలంగాణా వ్యాప్తంగా బీజేపీ ని అందరిస్తున్నారని పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు . ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ ఈసారి ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది . జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మరియు స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు .

# బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

– బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

– ఆదివారం హైదరాబాద్ విద్యానగర్లోని బీసీ భవన్ లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం



ఖమ్మంవుదయం ప్రతినిధి అక్టోబర్ 26 జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లతో కలిసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం విద్యార్థులు చెప్పటబోయే దీక్ష పోస్టర్ని ఆవిష్కరణ చేశారు . అనంతరం ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో భవిష్యత్ ఉద్యమ నిర్మాణం పై సుదీర్ఘంగా చర్చించారు . ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీలకు అత్యంత కీలకమైన సమయం అని చాలా శక్తులు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మీరు అనునిత్యం చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు కుట్రలను చేసే వాళ్ళ వ్యూహాలను భగ్నం చేయాలని తెలిపారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలలో బలం లేని వాళ్ళు సంఘ విచ్ఛేన ప్రయత్నం చేస్తున్నారు అన్ని వారి ఆటలు సాగనియాబోమని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వాటిని బలంగా తిట్టుకొడతు ఉద్యమాన్ని నిర్మాణత్వకంగా తీసుకెళ్తామని తెలిపారు . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా చాలా బలం గా ఉంది అన్ని ఏం జరిగినా ఉద్యమం ఆపమని బీసీల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధమని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు , రసూల్ , జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

♦ అధ్యక్షుడు భూక్యా నర్సింహానాయక్.



ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామ లంబాడి జేఏసీ నూతన అధ్యక్షుడిగా భూక్య నరసింహనాయక్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు లంబాడి జేఏసీ మండల అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు, గ్రామ లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షుడు భూక్యా నర్సింహానాయక్, ఉపాధ్యక్షుడు గుగులోతు నర్సునాయక్, సలహా దారులు భూక్యా హార్జీ నాయక్, గుగులోతు వెంకన్ననాయక్, కున్సాత్ రామ్మూర్తినాయక్, భూక్య వెంకటేష్ నాయక్, రమేష్ నాయక్, రవీందర్ నాయక్, గబ్బర్ సింగ్ నాయక్, యాకూబ్ నాయక్, వీరునాయక్, సదర్ లాల్ నాయక్, బద్రునాయక్, సున్సత్ ప్రశాంత్ నాయక్, బాదావత్ రామునాయక్, లావుడ్యా వెంకన్ననాయక్, గుగులోతు రాజేందర్ నాయక్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల లంబాడి సలహాదారులు జాటోత్ బాలు నాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్, అక్టోబర్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్, హన్మకొండ జిల్లాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. హనుమకొండ లోని %బాం%కన్వెన్షన్ హాల్, కరీంబాద్ పోర్టు వరంగల్ లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్, ములుగు రోడ్ లోని వజ్రా గార్డెన్ లలో జరిగిన వివాహ వేడుకలలో మంత్రి కొండా సురేఖ పాల్గొని, ఆహ్వానితులతో సరదాగా గడిపారు. నూతన దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి నిండు మనసుతో ఆశీర్వదించారు. మంత్రి కొండా సురేఖకు ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖమ్మ సదా తమ గుండెల్లో వుంటుందని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తన పై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

# పలువురి మృతదేహాలకు శ్రద్ధాంజలి

మాజీ ఎంపీపీ, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్.



ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మండలంలోని పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మృతి చెందగా మృతదేహాలను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉమ్మడి జిల్లా మాజ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని డెంకెల రాములు72), వీరమల్ల ఐలయ్య(90), బుధరావుపేట గ్రామానికి చెందిన కడారి రాధమ్మ(85), మంగళవారిపేట గ్రామానికి చెందిన బొమ్మగాని సరోజన(76) లు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకుడు గుగులోతు లక్ష్మణ్ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, నాయకులు ఆబోతు అశోక్ యాదవ్, జాటోత్ సదర్ లాల్, ఎస్కే మౌలానా, కాస ప్రవీణ్, దేవినేని వేణికిష్ణ, భూస అశోక్, రెడ్డి నాగార్జున్ రెడ్డి, లాధినేని ఎల్లయ్య, గొంది నాగేశ్వర్ రావు, నేలమారి నాగరాజు, గొంది నరసయ్య, బోడ పూలునాయక్,సొంటి లక్ష్మణ్, గంగాపురం రాజుగౌడ్, తొట్ల వెంకన్న, మక్క వెంకన్న, దెబ్బేట ఉపేందర్, ముద్దంగుల రవీందర్, ప్రసాద్, వద్దే రాజశేఖర్ తదితరులు.

వుదయం



# సీఎం తో చర్చించి అఖిల గాండ్ల తెలికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా

**మంత్రి కందుల దుర్గేష్**

**అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**



రాజమహేంద్రవరం,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి 17 లక్షల జనాభా కలిగిన అఖిల గాండ్ల తెలికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం మొరంపూడి బి.వి.ఆర్ శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వన మహోత్సవాలలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అఖిల గాండ్ల తెలికుల కులస్తుల విన్నపం మేరకు ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం ద్వారా ఈ కులస్తులకు వడ్డీ లేని రుణాలు అందించి, యువతకు ఉపాధి మార్గాలు కల్పించేందుకు వీలు పడుతుందన్నారు. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని, వచ్చిన అనంతరం అఖిల గాండ్ల తెలికుల కులస్తుల కోరిక మేరకు వారి సమస్యలు విన్నవించుకునేలా సీఎం, డిప్యూటీ సీఎం లతో అపాయింట్మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానని, ప్రత్యామ్నాయ జీవన విధానాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు.తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రాజమండ్రి సమీపంలోని తెలికుల చెరువును వారికే చెందేలా శాసనమండలిలో ప్రస్తావించిన అంశాలను గుర్తు చేశారు. త్వరలోనే ఈ విషయంపై స్థానిక కమిషనర్, ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జి మంత్రితో చర్చించి సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అఖిల గాండ్ల తెలికుల కులస్తులు శాంతి కాముకులని పేర్కొన్నారు. ఘర్షణ వాతావరణంకి దూరంగా, శాంతియుత వాతావరణానికి దగ్గరగా నిలబడే కులాల్లో అఖిల గాండ్ల తెలికుల కులం అగ్రస్థానంలో నిలబడుతుందన్నారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన కార్తీక వన మహోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనుకబడిన వర్గాలకు, అగ్రకులాలకు సంబంధించిన అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయబడ్డాయని, అదే తరహాలో అఖిల గాండ్ల తెలికుల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్న అఖిల గాండ్ల తెలికుల విజ్ఞప్తి మేరకు తన వంతు సహకారం చేస్తానన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో అఖిల గాండ్ల తెలికుల కులస్తుల వృత్తికి ఇబ్బంది ఏర్పడ్డ విషయం వాస్తవమేనన్నారు. ఈ క్రమంలో ఇదే వృత్తిపై ఆధారపడి బతుకుతున్న ఎంతోమందికి జీవనాధారం లేకుండా పోయిందని, ప్రత్యామ్నాయ జీవన మార్గాలు సైతం లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ అనంతరం సహజ సిద్ధంగా తీసిన నూనెల ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందన్న వైద్యుల సూచనల దృష్ట్యా పరిస్థితి కొంత అనుకూలంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అఖిల గాండ్ల తెలికుల కులస్తులకు మంచి రోజులు రానున్నాయని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు అందించిన వినతి పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్వీకరించారు. అంతకుముందు వన మహోత్సవానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం లభించింది.

# మొంథా" తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండండి

**విపత్తు నేపథ్యం లో ఈ నెల 27,28 వ తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు- అధికారులు అప్రమత్తం**

**లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి**

**పునరావాస కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయండి**

**కంట్రోల్ రూమ్ లు 24ఐ7 పనిచేస్తూ షిఫ్ట్ ల వారీ గా విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండండి**

**కడప జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**



కడప,అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) మొంథా"తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. "మొంథా"తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలఅధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్ధవంతంగా విపత్తునుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు."మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు.గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు.అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ..జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ %ఔ% బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప 08562 - 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు 95028 36762ఆర్డీవో కార్యాలయం, బద్వేలు 6301432849, ఆర్డీవో కార్యాలయం, పులివెందుల 8919134718 ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భార్య తో కోట్లాడి సిద్ధవటం పెన్నా నదిలో దూకిన భర్త





అట్లూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) : గాండ్లపల్లి గ్రామం, అట్లూరు మండల నివాసి అయిన వెంకట సుబ్బయ్య, వయస్సు 39 సం,లు తండ్రి లేట్ పెద్ద వేంకటేసు, కులం: వడ్డెర అను అతను బెల్దారి పనులు చేసుకుంటూ జీవనము. ఇతను 2014 వ సం,లో సిద్ధవటం మండలం, జ్యోతి గ్రామానికి చెందిన భాగ్యమ్మ తో వివాహము అయినది. వీరికి ఒక కొడుకు (5 సం,లు) సంతానంగా కలరు. అయితే వెంకట సుబ్బయ్య అను అతను ప్రతి రోజు మద్యం సేవిస్తూ ఉండే వాడు. తన భార్య మద్యం సేవించ వద్దు అని ఎంత చెప్పినా వినేవాడు కాదు. శనివారం సాయంత్రం సుమారు 7 %ావీ% గంటల సమయంలో మద్యం సేవించి తన ఇంటికి వెళ్ళగా, తన భార్య అయిన భాగ్యమ్మ రోజు లాగే మద్యం సేవించి వచ్చినందుకు ఎందుకు తాగేవు అని అడిగినది. అందులకు వెంకట సుబ్బయ్య తన భార్య తో గొడవ పడి అక్కడే మద్యం తాగి, సిద్ధవటం నందు గల పెన్నా నది బ్రిడ్జి వద్దకు వచ్చి అక్కడ బ్రిడ్జి పై నుండి నీటిలోకి దూకినాడు. అంతట నీటిలో దూకిన తరువాత బయపడి కాపాడండి అంటూ గట్టిగా కేకలు వేస్తూ ఉండినాడు. అంతట సిద్ధవటం గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న సిద్ధవటం పోలిస్ వారు ఎస్సై మరియు సిబ్బందితో వచ్చి , సిద్ధవటం గ్రామానికి చెందిన గజ ఈత గాళ్ళ సహాయంతో పెన్నా నది బ్రిడ్జి కి దగ్గరలో ఉన్న కంప చెట్ల కు చిక్కుకొని ఉన్న వెంకట సుబ్బయ్య ను కాపాడి పెన్నా నది లో నుండి బయటకు తీసుకొని రావడం జరిగినది.

అంతట నీటిలో దూకడం వలన రాళ్ళకు తగిలి గాయపడిన వెంకట సుబ్బయ్య ను సిద్ధవటం గ్రామం నందు గల గవర్నమెంట్ వారి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిమిత్తం చేర్చారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను అధికార యంత్రాంగం కల్పించాలి**

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



నెల్లూరు,,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. ఆదివారం సంగం మండల కేంద్రంలో మంత్రి తుఫాన్ హెచ్చరికలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెన్నా నది పరివాహక మండలాలైన చేజర్ల, అనంతసాగరం, సంగం మండలాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీరాపేరు, బొగ్గేరు, పెన్నా నది సమీప మండలాల గ్రామాల్లోని సచివాలయాల్లో ముందస్తుగా రేషన్ సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఎటువంటి ముప్పునైన ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో కూడా వీఆర్వోలు అందుబాటులో ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. రాకపోకలు స్తంభించే వీర్ల గుడిపాడు గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ముందస్తుగా బోట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్స్ కు సూచించారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో వైద్యులందరూ అందుబాటులో ఉండాలనీ, అత్యవసర మందులను సిద్ధం చేసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని చెరువులు, వాగుల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఇరిగేషన్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆర్డిఓ, డిఎస్పికి సూచించారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను అధికార యంత్రాంగం కల్పించాలని సూచించారు.

# మోంతా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

**- 144 రిలీఫ్ కేంద్రాలు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఒకటి, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని సిద్ధంగా ఉంచాం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడుతున్న 'మోంతా' తుఫాను నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ మేరకు మోంతా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకున్న ముందస్తు చర్యలపై ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సిటివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 25న తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఈ కేంద్రాలను పరిశీలించారని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా కార్యాచరణలోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు. 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. తుఫాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించామని, అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారికి రవాణా సౌకర్యంతో ఆసుపత్రికి అనుసంధానం పూర్తి చేసినట్లు తెలిపారు. సెన్సిటివ్ ప్రాంతాల్లో కూరగాయలు అందుబాటులో ఉంచేందుకు 82 డీసెంట్రలైజ్డ్ రైతు బజార్లు ఏర్పాటు చేశామని, విజయ డెయిరీ ద్వారా పాలు సరఫరా నిరాటంకంగా కొనసాగుతుందని ఆయన చెప్పారు. తాగునీటి సరఫరా కు ఇబ్బందులు లేకుండా డీటీఆర్లు, కండక్టర్స్ లను డీసెంట్రలైజ్ విధానంలో సిద్ధంగా ఉంచగా, 35 సీపీడబ్లుఎస్ పథకాలకి బ్యాకప్ పవర్ ఏర్పాటు చేసినట్లు, 823 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేశామని తెలిపారు. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని, అలాగ్ 40 వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి గ్రామంలో మురికినీటి నిల్వలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం, (సొల్యూషన్), చీపుర్లు అందుబాటులో ఉంచామని కలెక్టర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్‌టైమ్‌లో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. పెన్నా నది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని వివరించారు.బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నెల్లూరులో ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, కావలిలో ఒక ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని సిద్ధంగా ఉంచామని, అవసరమైతే వారి సేవలను వినియోంచుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆ ప్రకటనలో తెలిపారు.

# అనాధ వృద్ధులకు సేవ చేయటం మహద్భాగ్యం

**నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**

**అల్లపర్రు వృద్ధాశ్రమానికి గాజుల పోతురాజు ఫ్రెండ్స్ సర్కిల్ సహాయం**



అవనిగడ్డ ,అక్టోబర్26 (వుదయం ప్రతినిధి): కన్న బిడ్డల ఆదరణకు నోచుకోని వృద్ధులకు సేవ చేయటం మహద్భాగ్యమని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గాజుల పోతురాజు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నగరం మండలం అల్లపర్రు గ్రామంలోని వృద్ధాశ్రమానికి సహాయం చేశారు. వెంకట్రామ్ చేతులమీదుగా ఆశ్రమంలోని వృద్ధులకు రూ.15వేలు వ్యయంతో బియ్యం, నిత్యావసర సరుకులు, చిరు తిండ్లు, కూరగాయలు, పండ్లు తమవంతు సహాయంగా అందచేశారు. మారుమూల గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమం గురించి తెలుసుకుని, ఇక్కడి వృద్ధుల కోసం సహాయం అందించిన గాజుల పోతురాజు మిత్రబృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా వెంకట్రామ్ వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. ఆశ్రమ నిర్వాహకులు అల్లపర్తి సాంబయ్య - గుణసుందరి మాట్లాడుతూ 2011 నవంబర్ 20వ తేదీ తాము ఏర్పాటు చేసిన ఈ "సొసైటీ ఫర్ అన్ కేర్డ్ పీపుల్, ఆర్ఫన్స్, రూరల్ ట్రైబ్స్ సపోర్ట్ - చేయూత" వృద్ధాశ్రమాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారని వివరిస్తూ, ఆశ్రమ ప్రాంగణంలోని నాటి శిలాఫలకం చూపించారు. నాడు బుద్ధప్రసాద్ సుహస్తాలతో రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన ఆశ్రమం ఆయన హస్తవాసితో తదుపరి పక్కా భవనంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వహణకు తమకు బుద్ధప్రసాద్ ఎంతగానో ప్రోత్సాహం అందించారని తెలిపారు. ఇప్పుడు వారి కుమారుడు మండలి వెంకట్రామ్ తమ ఆశ్రమాన్ని సందర్శించటం, మండలి అభిమానుల ద్వారా సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు అల్లపర్తి సాంబయ్య - గుణసుందరి దంపతులను వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. రసాలయ సమితి కార్యదర్శి, విశ్రాంత హెచ్ఎం డాక్టర్ కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో మండలి కుటుంబం పాత్ర కీలకం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు విద్యా శాఖ మంత్రిగా అవనిగడ్డలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ ద్వారా తాను ప్రభుత్వ ఉపాధ్యాయుడిని అయినట్లు గౌరీశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లెల రామచంద్రరావు, గాజుల పోతురాజు ఫ్రెండ్స్ నున్న సుబ్బారావు, చిలక శ్రీను, గురివిందపల్లి అనిల్, దీవి శ్రీను, పాగోలు లంకేశ్వరావు (బాబీ )తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని మహిళా లెక్చరర్ ఆత్మహత్య



ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) ఉరేసుకుని మహిళా లెక్చరర్ ఆత్మహత్య మానసికంగా కుంగిపోయిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కడప జిల్లా ప్రొద్దుటూరు సిటీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో జరిగింది. చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు అక్కా చెల్లెళు తాత వద్ద పెరిగారు. ఇటీవల అక్క కవిత పెళ్లి కాగా మహేశ్వరి(26) తతయ్య వద్దే ఉంటూ అతడి బాగోగులు చూసుకుంటూ చాపాడు మండలంలోని ఓ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేస్తోంది.

పేరెంట్స్ చనిపోవడం, అక్కకు పెళ్లవడంతో ఒంటరిగా ఫీలైన మహేశ్వరి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అక్క కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక వనరులతో మెరుగైన ఉపాధి



ఖానాపూర్, అక్టోబర్ 26(వృదయం విలేఖరి) స్థానిక వనరులతో మెరుగైన ఉపాధిని పొందవచ్చని స్వచ్ఛంద సంస్థల డిల్లీ ప్రతినిధి జైహింద్ చౌదరి అన్నారు. హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ,మిత్ర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంధనపల్లి రేంజ్ పరిధిలో ఆదివాసీ నాయక పోడ్ ఆవాసంలోని స్థానిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అడవి సమీపంలోనే ఉన్న కుటుంబాలు పరిసర ప్రాంతాల్లో లభించే ఆకులు,పండ్లు ఇతరాత్ర అటవీ సంపదతో అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కలిగి ఉండే వస్తువులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకొని పేదరికంలో ఉన్న కుటుంబాల ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పెంచుకోవచ్చని సూచించారు. అనంతరం హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ ఉత్తర తెలంగాణా ప్రాంతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.వెంకట్ మాట్లాడుతూ.. అడవులపై ఆధారపడి జీవిస్తున్న వారికి సహకరించాలని మానవీయత దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ,మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామచంద్రయ్య,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి పూదరి చంద్రమోహన్ గ్రామ పెద్దలు మూతి రాజేందర్,గుజిగంటి ప్రకాష్ , రాయ గణేష్, మూతి రాజు, పెంబి సత్తయ్య, రాయ రాజేశ్వర్, ముడితే శ్రీనివాస్, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# రోడ్లపై వడ్ల కుప్పతో పబ్లిక్ పరేషాన్

**- పట్టించుకోని అధికారులు**



హుస్నాబాద్ ,అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేంద్రంలోని :నడిరోడ్డుపై ఆరబోసిన వడ్ల కుప్పలపై బైక్ ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడిన ఘటన అక్కన్నపేట మండలం బంజారా హిల్స్ తండాలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, దూల్మిట్ట మండలం బిక్కల్ గ్రామం శివాలి తండాకు చెందిన లకావత్ రవి, లకావత్ ఉమా దంపతులు ఉదయం ఐదున్నర గంటల సమయంలో కరీంనగర్ వైపు కూలీ పనుల కోసం బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యంలో అక్కన్నపేట మండలం బంజారా హిల్స్ తండా వద్ద స్థానిక రైతులు రోడ్డుపై వడ్లను ఆరబోస్తుండగా, బైక్ వడ్ల కుప్పను ఢీకొని రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో రవి, ఉమా దంపతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌ను పిలిపించి గాయపడిన వారిని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాల్సిందిగా సూచించారు. ఈ ఘటనపై దంపతుల కుమారుడు అక్కన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రోడ్లపై వడ్లను ఆరబోసి ప్రమాదాలకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం.

# పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే...

- జర్నలిజంలో నైతికత అవసరం
- డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





హైదరాబాద్,అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే... పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పత్రికలు ఎన్ని వచ్చినా, పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆ పత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు. ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం, నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి, నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో, విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం, వార్తా మూలాలను ధృవీకరించుకోవడం, నిష్పాక్షికంగా నివేదించడం, సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని, ఆవైపుగా మీడియా సంస్థలు, జర్నలిస్టులు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఐజీ రమేష్ రెడ్డి, గజల్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్, హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకట సాయి, యార్వ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం డెలివరీ లు.

***చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి చరిత్ర లో గొప్ప రికార్డ్, అభినందించిన ప్రాజెక్ట్ అధికారి, సూపరింటెండెంట్, గైనకాలజిస్టు లు, సిబ్బంది కృషి ఫలితం***

చింతూరు, అక్టోబర్ 26 వృదయం న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లాలో అన్ని ఆసుపత్రులకంటే చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ఒక రికార్డు సృష్టించింది. ఆసుపత్రి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా 100 ప్రసవాలు అక్టోబర్ నెల లో అవ్వడం తో ఈ రికార్డు సొంతం చేసుకుంది. పదేళ్ల క్రితం రాష్ట్ర విభజన జరిగాక విలీన మండలాలైన చింతూరు కూనవరం ఎటపాక, వరరామచంద్రాపురం మండలాలకు వైద్య సేవలు అందని ద్రాక్షా గానే మారింది. దీంతో ప్రజలు వైద్య సేవలకోసం నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారు. ఆసుపత్రి ప్రారంభం నుండి సివిల్ ఆసుపత్రి గా ఉన్న చింతూరు ఆస్ప్రత్రి 2018 నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ అయ్యింది. 2022 నుండి స్పెషలిస్ట్ వైద్యులను వైద్య ఆరోగ్య శాఖ నియమించడంతో ఈ ఆసుపత్రిలో అన్నీ రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో విలీన మండలాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో కి వచ్చాయి. చింతూరు ఆసుపత్రి లో ఇద్దరు గైనకాలజిస్తులు, ఆర్థోపెడిక్ ఒకరు, జనరల్ ఫిజిషియన్ ఒకరు, చెవి ముక్కు, గొంతు వైద్యులు, పిల్లల వైద్యులు, అనస్థిసీయా(మత్తు డాక్టర్), ఇద్దరు జనరల్ వైద్యులను నియమించడంతో ప్రజలకు మంచి సేవలు అందే అవకాశం వచ్చింది.ప్రసవా ల పై ప్రత్యేక దృష్టి...2023లో లో డాక్టర్ ఎం.వీ. కోటిరెడ్డి సూపరింటెండెంట్ గా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి కి రావడం తో ఆయన ప్రజలకు అన్నీ రకాల వైద్య సేవల పై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా ప్రసవాలు

పెంచడం అన్ని రకాల ఆపరేషన్ లు చింతూరు లో జరిగే విదంగా ప్రయత్నించడం తో ఆసుపత్రి లో రోజు వారి ఔట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ సేవలు బాగా పెరిగాయి. ముఖ్యం గా ప్రసవాలు ఎక్కువగా పెరిగేందుకు చర్యలు తీసుకున్నారు. సూపరింటెండెంట్ డా. ఎం వీ కోటిరెడ్డి, మత్తు డాక్టర్ కావడం, గైనకాలాజిస్ట్ లు డా. ఎం వీ రమణారావు, డా శశికళ సమిష్టి తో ప్రసవా ల పెంపుకు కృషి చేసారు. దీంతో అక్టోబర్ నెల లో 100 ప్రసవాలా టార్గెట్ ను సాధించడం జరిగింది. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ఎక్కువ ప్రస వాలు జరిగాయి.ఎస్. ఎన్ సీ యూ చిన్న పిల్లల యూనిట్ లో ప్రత్యేకంగా వైద్య సేవలు
చింతూరు ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్య సేవలకోసం కోసం ఏర్పాటు నావజాత శిశు కేంద్రం ( ఎస్ ఎన్ సీ యూ) లో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఏడాది లోపు ఉన్న చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్యాధికారి డా. మహేష్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా శిశు మరణాలను తగ్గించేందుకు ఈ యూనిట్ ఉపయోగ పడుతుంది. చిన్న పిల్లల వైద్య సేవల కోసం పిడియాట్రీషియన్, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండడం విశేషం.నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిచింతూరు ప్రభుత్వ ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, ఛత్తేస్ గడ్ రాష్ట్రాల ప్రజలకు ఇదే ప్రధాన ఆసుపత్రి. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో స్పెషలిస్ట్ వైద్యులతో పాటు స్కానింగ్, ఎక్స రే, అన్ని రకాల రక్త పరీక్షలు, డా. ఎన్టీఆర్ వైద్య సేవలు, దయాలసిస్ సేవలు, ఎన్ ఆర్ సీ కేంద్రం, ఎస్ ఎన్ సీ యూ కేంద్రం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



పెద్దవంగర, అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని నూతన తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఐకేపీ ఆధ్వర్యంలో నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాది మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని సూచించారు.

# మృతదేహంపై పూలమాల వేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి



ఖానాపురం, అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): మండలంలోని మంగవారిపేట గ్రామానికి చెందిన బొమ్మగాని సరోజ(76) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, ఉపాధ్యక్షుడు మూడు పూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి.



ఖానాపురం, అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కడారి రాధమ్మ(85) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, బ్లాక్ కాంగ్రెస్ సభ్యుడు గిరగాని నరసయ్య, ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, నాయకులు బిక్కీ మురళి, ఎస్.కె చాంద్ పాషా, నారగాని సమ్మయ్య, కొండ్ల మధు, వీరన్న, ఎస్.కె నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శహో



పెద్దవంగర, అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): బంగారు చెలిమి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ నిమ్మ నాయక్ తల్లి రుక్కమ్మ (82) వృద్ధాప్యం తో ఆదివారం మృతి చెందారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రుక్కమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



బెల్లంపల్లి, అక్టోబర్26 (వృదయం ప్రతినిధి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న అయిదు ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు మైనింగ్ ఏడి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిసిన వివరాల ప్రకారం ఆదివారం రెబ్బెన మండలం నుండి తాండూరులో మండలంలోని రెపల్లెవాడ జిన్నింగ్ మిల్లుకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని జరిమానా విధించి ఇసుక ట్రాక్టర్ లను తాండూరు పోలీస్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# మాంజీరాకు కొనసాగుతున్న నీటి విడుదల



నిజాంసాగర్, అక్లోబర్ 25(వృదయం ప్రతినిధి): నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మాంజీరా నదికి నీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు ఏఈ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన విధంగా వివరాలు ఇలా ఉన్నాయి. ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టులోకి 3548 క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే మోతాదులో ప్రాజెక్టు 5వ నెంబర్ గేటు ద్వారా మాంజీరాలోకి 3548 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీల నీటి నిల్వతో ఉందని వారు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



లక్షెట్టిపేట, అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలో ని స్థానిక మార్కెట్ యార్డ్ లో లక్షెట్టిపేట, దండేపల్లి , మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నాయని తెలిపారు. అనంతరం 95 మంది లబ్దిదారులకు రూ. 29,0,4000 ల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా చేయూత ట్రస్ట్



బూర్గంపహాడ్,అక్టోబర్ 26 (వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం కి అనారోగ్య కారణంతో ఖమ్మం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో విషమ పరిస్థితులలో వైద్యం పొందుతున్న సమాచారాన్ని బాధితుడి కుటుంబ సభ్యులు మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారికి అందించటంతో స్పందించిన వారు వెంటనే ఆదివారం అంజనాపురం వారి నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. అతి నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం కోసం లక్షల్లో ఖర్చు అవుతుందన్న డాక్టర్లు తెలపడంతో కేవలం కూలి పనుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబం ఇప్పటికే ఒక కుమారుడిని గత 15 రోజుల క్రితం కోల్పోవడం, మరో కుమారుడి అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో నిరుపేద కుటుంబం కావడంతో చేయూత ట్రస్ట్ 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ట్రస్ట్ సభ్యుడు అనీఫ్ వ్యక్తిగతంగా 2,000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, ట్రస్ట్ సభ్యులు శనగ మల్లేశ్వరరావు, మూల లక్ష్మీరెడ్డి, హోటల్ అనీఫ్, బిజ్జం వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు, పి.ఆర్.సి బకాయిల చెల్లింపులో జాప్యం తగదు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, (వృదయం ప్రతినిధి) పదోన్నతులు, పి.ఆర్.సి బకాయిల చెల్లింపులో జాప్యం తగదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ప్రభుత్వానికి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు 30మంది తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని ఆయనను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవో అమలులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ, పాలిటెక్నిక్ అధ్యాపకులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులకు మాట్లాడుతూ, ఏఐసిటిఈ సిఫార్సుల ప్రకారం ఏడవ పీఆర్సీ 2016 జనవరి 1 నుండి అమలు కావాల్సి ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం జీవోను మాత్రం 2022 జూలైలో ఆలస్యంగా ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జీవోలో పొందుపరిచిన విధంగా, 2019 నుండి 2022 వరకు గల పీఆర్సీ బకాయిలు విడతలవారీగా చెల్లిస్తామని పేర్కొన్నప్పటికీ, ఇప్పటివరకు తమకు ఒక్క రూపాయి కూడా జమ కాలేదని తెలిపారు. అంతేకాకుండా, 2016 నుండి 2019 వరకు ఉన్న పీఆర్సీ బకాయిల గురించి అసలు ప్రస్తావనే లేదని, దీనివల్ల అధ్యాపకులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.
మరోవైపు, జీవో నిబంధనల ప్రకారం అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ను అమలు చేయవలసి ఉన్నా, 12 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క సిఏఎస్ ప్రమోషన్ కూడా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఈ కారణంగా వారికి తమ వృత్తిపరమైన పురోగతి నిలిచిపోయిందని, ప్రభుత్వమే అధికారికంగా జారీ చేసిన జీఓ లోని నిబంధనలను పాటించకపోవడం సరికాదన్నారు. పే స్కేల్స్ అమలులో జరుగుతున్న ఈ ఆలస్యం, సిఏఎస్ నిలిపివేత అధ్యాపక వర్గానికి తీవ్ర అఅన్యాయమన్నారు. కాయిలు చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని, అర్హులందరికీ సిఏఎస్ ప్రమోషన్లు కనీసం త్వరగా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఈ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరలో పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కొండచరియలతో నష్టపోయిన కుటుంబాలకు గద్దె క్రాంతి కుమార్ ఆర్థిక సాయం

**ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున మూడు కుటుంబాలకు రూ.30 వేలు అందజేత**

విజయవాడ అక్టోబర్ 26 వృదయం న్యూస్ బ్యూరో: ఆదివారం ఉదయం ఆరో డివిజన్ కోకోకోలా వీధిలో బెల్లపు శ్రీరాములు హైనక్కాల్ వద్ద కొండచరియలు జారిపడడంతో మూడు కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఈ ఘటనపై స్పందించిన టిడిపి యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ బాధిత కుటుంబాలను పరామర్శించి, సొంత నిధులతో ఒక్కొక్క కుటుంబానికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.30,000 ఆర్థిక సాయాన్ని బాధితులు వేములు దుర్గకు, పిన్నింటి లక్ష్మి, డేరంగుల అమ్ములకు గద్దె క్రాంతి కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు తాను సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితులను స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. ప్రభుత్వం సహాయం అందేలోపు, బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనంగా సొంత నిధులతో నగదు సాయం అందించామని చెప్పారు. ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు తగిన ఆర్థిక సాయం అందేలా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చర్యలు తీసుకుంటారని బాధితులకు భరోసా ఇచ్చారు. మరో రెండు రోజుల్లో మొంతా తుఫాన్ ప్రభావం ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించిందని కాబట్టి కొండ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఆస్తి కంటే ప్రాణం ముఖ్యమని, ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావా కేంద్రాలకు వెళ్లి సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని, పరస్పర సహకారంతోనే విపత్తులను ఎదుర్కోవచ్చని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. దాతలు, సేవా సంస్థలు కూడా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రవీణ్ రెడ్డి చవకబారు విమర్శలు మానుకో
## వైసీపీ పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆదివారం స్థానిక దొరసానిపల్లెలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రెడ్డి ది బేస్ లెస్ వాయిస్ అని, అతని మాట అంటే టిడిపి అధిష్టానానికి, ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులకు, ప్రజలకు కూడా విశ్వాసం లేదని, అందుకే ఆయన గతంలో ఎమ్మెల్యే టికెట్ కోల్పోయారని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి కార్పోరేషన్ ఛైర్మన్ పదవి దక్కలేదని, చివరికి ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవిని కూడా అడ్డుకోలేక పోయారని విమర్శించారు. గతంలో గోవా గవర్నర్ గా టిడిపి సీనియర్ నాయకులు అశోక్ గజపతి రాజు నియమితులైన సమయంలో టిడిపి నుండి కేంద్రం లో మంత్రులుగా నియమితులైన అభినందించని ప్రవీణ్ కేవలం అశోక్ గజపతి రాజు ను ప్రత్యేకంగా అభినందించేందుకు కారణం గోవాలో వారి కాసినో వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా వుండాలని అని వివరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తాను వరదరాజులరెడ్డి ఎన్నటికి రాజకీయ ప్రత్యర్థులమే అన్నారని, మహర్షి స్కూల్ విషయంలో వారి మధ్య చీకటి ఒప్పందం వుంటే ఏ విధంగా అధికారంలో వుంటే ఆ భూముల రిజిస్ట్రేషన్ ఆపడం, ప్రతిపక్షంలో ఆ భూములను ప్రజలను కొన రాదని చెబుతారని ప్రశ్నించారు. అదేవిధంగా తాము ఈ విషయమై ఫిల్ వేశామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ విషయంలో తాము ప్రతిపక్ష పాత్ర, మున్సిపల్ కౌన్సిల్ విధి నమర్థవంతంగా నిర్వహించామని, ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి పేరు మీద హైకోర్టులో పిటిషన్ వేసి ఎగ్జిబిషన్ ద్వారా మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయం పై పోరాడి దాదాపు 1.36 కోట్ల రూపాయలు చెల్లించేలా చేశామని, అధిక ధరలకు నిర్వహణ పై కూడా విచారణ జరుగుతోందని తెలిపారు. ఇకనైనా ఇటువంటి చవకబారు విమర్శలు మాని వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ టికెట్ ఐనా ప్రవీణ్ సాధించాలని సూచించారు.

# రెడ్డి కమ్యూనిటీ జాతీయ సలహాదారుగా డాక్టర్ కుంచం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 25, (వుదయం ప్రతినిధి) రెడ్డి జాతి శ్రేయస్సు, ఐక్యత కోసం పాటు పడినందుకు రెడ్డి కమ్యూనిటీ జాతీయ సలహాదారుగా డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కుంచం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీ డెవలమెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ఆదేశాల మేరకు కమిటీ నుండి పూర్తి నమ్మకంతో, రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీ నియమ నిబంధనలను అనుసరించి, క్రమశిక్షణతో అన్ని రెడ్డి సంఘాలను సమన్వయంతో, రెడ్ల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి, రెడ్ల ఐక్యతకు, రెడ్ల సమస్యలకు పరిష్కారం దిశగా, నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. నా పై అత్యంత నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యతను, బాధ్యతాయుతంగా నిర్వహించగలనని పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటాం

– కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైసిపి



కావలి ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కోటిసంతకాల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. కావలి వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు మంచి వైద్యం అందించాలని సంకల్పంతో తండ్రికి తగిన కుమారుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రతి జిల్లాకు ఒకటి ఉండాలనే సదుద్దేశంతో ప్రారంభించడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి పేద ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు అందుకు తగినట్లుగా ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండాలని ప్రణాళిక చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఆరు కళాశాలలు పూర్తికాబడి విద్యార్థులు కూడా కోర్సుల్లో చేరి కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన కళాశాలలో ప్రారంభించవలసి ఉండగా, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే క్రమంలో ముందుకు పోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తే ఆయనకు మేలు జరుగుతుందేమో కానీ, ప్రజలకు ఏమాత్రం మేలు జరగదని వారు విమర్శించారు. ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై వైసీపీ పార్టీ వ్యతిరేకిస్తుందని కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కోటి సంతకాల కార్యక్రమం తో ప్రభుత్వ వైఖరి మారాలని ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రతి జిల్లాలో కొనసాగింప చేయాలని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని మండలాలతో పాటుగా కావలి పట్టణ ప్రాంతంలోని వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు.




తిరుపతి, ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం - జగనన్న పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొందాం.



ఆత్మకూరు ఆత్మకు రూరల్ ఏఎస్పేట. వుదయం ఆదివారం 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశముల మేరకు,ఆత్మకూరు నియోజకవర్గ గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ.మేకపాటి.విక్రమ్ రెడ్డి పిలువు మేరకు ఏ.ఎన్.పేట మండలం,కుప్పురుపాడు గ్రామ పంచాయతీ నందు ఈ రోజు కోటి సంతకాల సేకరణ కార్యక్రమములో భాగంగా సంతకాల సేకరణ జరిగింది.పై కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి,

కుప్పురుపాడు గ్రామ పంచాయతీ వైఎస్ఆర్ సీపీ నాయకులు కంచర్ల.శ్రీనివాసులు నాయుడు,తలచీరు.రామయ్య నాయుడు,బాబు నాయుడు,అశోక్ నాయుడు,వేలమూరి. హరికృష్ణ రెడ్డి ,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మన్నేటికోట తుఫాన్ సెంటర్ ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

– పునరావాస బాధితుల వసతులపై ఆరా



కావలి(ఉలవపాడు), అక్టోబరు 26, వుదయం న్యూస్:జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం .వెంకటేశ్వర్లు కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, జివిఆర్ కాలనీ, మన్నేటికోట( ఎస్టీ కాలనీలో )ఉన్న పాత తుఫాను షెల్టర్ ను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో సుమారుగా ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగా ముందస్తుగా 30 కుటుంబాలకు చెందిన వంద మందిని పునరావాస కేంద్రాల్లో ఉంచారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పునరావాస కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతూ వసతులు సరిగ్గా ఉన్నాయా, భోజనము, మంచినీరు అందుతుందా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మూడు షిఫ్టులో సిబ్బంది ఉంటున్నారా, తక్షణమే వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, మండల రెవెన్యూ అధికారి మరియు మన్నేటికోట సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు2వ వార్డులో కోటి సంతకాల సేకరణ



ఆత్మకూరు ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అంద్రా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలసి మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణలో ప్రజలంతా స్వచ్ఛంధంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గపు నిర్ణణాన్ని వెనక్కు తీసుకునేలా వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మెడలు వంచి మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం కాకుండా వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందన్నారు.

# సంఘంలోమెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూర్ రూరల్ సంఘం మండలం ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఆదివారం 26వ తేదీ సంగం మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా పోలీసులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు పాల్గొన్నారు.సంగం సీఐ వేమారెడ్డి,చేజర్ల ఎస్సై తిరుమల రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన చేజర్ల మండల సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నర్సారెడ్డి , టిడిపి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు. ఆదురుపల్లి మాజీ సర్పంచ్ చీర్ల వెంకటయ్య. ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ అహ్మద్ ,చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజర్ సెక్రటరీ అట్ల పెంచల రెడ్డి, పాల్గొన్నారు

# హెల్త్ క్యాంప్ విజయవంతం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) మండలంలోని తాళ్ళమాపురం గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ వారి సహకారంతో తాళ్ళమాపురం యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులకు, నరాల సంబంధిత వ్యాధులకు, ఎముకల సంబంధిత వ్యాధులకు, మరియు బీపీ, షుగర్ , థైరాయిడ్, విష జ్వరాలు సంబంధిత వ్యాధులకు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు, మెదడు వెన్నుముక నరముల సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్ష నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, మరియు మందులు ఉచితంగా అందజేశారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- **తుఫాను నేపథ్యంలో రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూముల ఏర్పాటు**
- **మత్స్యకారులు వేటకు వెళ్లరాదు**
- **జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

నెల్లూరు, ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడుతున్న 'మోంతా' తుఫాను నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని. భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, నెల్లూరు కంట్రోల్ రూమ్ : 9849904061, కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, : 7601002776, ఆర్డీవో కార్యాలయం, నెల్లూరు : 9849904061, ఆర్డీవో కార్యాలయం, ఆత్మకూరు : 9100948215. ఈ సందర్భంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# బాధితులకు దేవరకొండ సుధీర్ అండ



కావలి, ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కప్పల వెంగళరావు నిన్నటి రోజున యాక్సిడెంట్ కు గురై ఆర్థిక ఇబ్బందితో ఉండగా సమాచారం అందుకున్న శివ దృక్పథం కలిగిన పీటర్ పాల్ మినిస్ట్రీస్ అధినేత దేవరకొండ సుధీర్ ఆర్థిక చేయూతను బాధితులకు అందించారు. బాధితుడు దేహంలో పలుపాట్లు దెబ్బతినగా, మొత్తం కూడా ఇరిగిపోయి. అతని కాలు తీసివేయాలని డాక్టర్లు చెప్పడంతో ఏం చేయాలో తెలియక, దళిత గిరిజన సంఘాల జేఏసీ ఛైర్మన్ అయిన దేవరకొండ సుధీర్ బాబు దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడిగారు. వెంటనే స్పందించి ఆ కుటుంబానికి చికిత్స చేయించుకోమని 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అందుకు గాను దాత దేవరకొండ సుధీర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఇదే కాకుండా దేవరకొండ సుధీర్ బాబు ఎవరికి ఏ ఆపద వచ్చినా దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేను ఉన్నాను అంటూ సాయం చేయడానికి ముందున్నానని చెప్పడం మాకు చాలా సంతోషకరంగా ఉంది అని వారు కొనియాడారు. పై కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ ఫౌండర్ పాలకీర్తి రవి రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సల్ల మాధవి ఏఎస్పేట మండల అధ్యక్షులు రవి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే నష్ట నివారణలో కీలకం

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,హౌమొంథా తుఫాన్ ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా

గరిష్ట స్థాయిలో ఆహార నిల్వలు సిద్ధం

విభిన్న శాఖల మధ్య సమన్వయంతో ఆస్తి, ప్రాణ నష్టం నివారణ



అమరావతి ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మొంథా తుఫాన్ దృష్ట్యాహౌజిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,హౌహౌజిల్లా మరియు ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా అన్నారు. జిల్లా పరిస్థితులపై సమీక్షించుటకు ఆదివారం గుంటూరు విచ్చేసిన ప్రత్యేక అధికారి కంట్రోల్ రూమ్ కార్యకలాపాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. తీవ్ర తుఫానుగా పరిణామం చెందుతున్న తరుణంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఆహార నిలువలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని అన్నారు. బలహీనంగా ఉన్న గోడలు, పూరి గుడిసెలు వంటి వాటిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బలహీనంగా ఉన్న చెట్లు, పడిపోవడానికి అవకాశం ఉన్న చెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ రంపాలు (పవర్ సాస్) సిద్ధంగా పెట్టుకుని చెట్లు పడితే తక్షణం తొలగించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గండి పడుటకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి వెంటనే గండి పూడ్చిటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న కాజ్ వేలు వద్ద రెవిన్యూ, పోలీస్ ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగు నీరు ఎక్కడా కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం కలిగితే తాగు నీటిని పంపింగ్ చేయుటకు జనరేటర్లు సిద్ధం చేయాలని సూచించారు. తాగు నీటి అంతరాయం ఉండరాదని చెప్పారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయిన వెంటనే పునరుద్ధరణ చేయుటకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరగరాదని చెప్పారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించుటకు వాహనాలు సిద్ధంగా ఉండాలని, వాటికి ఇంధనం అవసరమైతే బ్యాంకులను అనుసంధానం చేయాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలకు ఉంటారని వారికి పాలు, బిస్కెట్లు వంటివి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మొబైల్ టవర్లు నిరంతరం పనిచేయాలని, మొబైల్ ఆపరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మొబైల్ ఫోన్ లలో అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని పొలంలో ఉన్న పంటలు ఎటువంటి నష్టానికి గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం గత తుఫాన్లు కంటే ఎక్కువుగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు రానున్న నాలుగు రోజులు సహాయక సన్నద్ధత చర్యలపై పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు.

# పట్టణ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ



వినుకొండ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): పట్టణ ఎస్ఐ గా బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా బొల్లాపల్లి మండలం బండ్లమోట్టు లో విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ వినుకొండ పట్టణ ఎస్ఐ గా బదిలీ కాగా, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న షమీర్ భాషా బండ్లమోట్టు కు బదిలీ అయ్యారు... బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ను స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.

# తీరప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి. శ్రీనివాసరావు**



అవనిగడ్డ అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):మెంథా తుఫాన్ నేపథ్యంలో తీర గ్రామాల ప్రజలు, దివిసీమ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వికృతి శ్రీనివాసరావు తెలిపారు. తీర గ్రామాల ప్రజలు తుఫాన్ ప్రభావం వీడే వరకూ ఇంటి వద్దనే ఉండాలని కోరారు..రోడ్లమీద ఉన్న హోర్డింగులు, కరెంట్ స్తంభాలు పక్కన నిల్చునరాదని,ప్రభుత్వం చేస్తున్న అప్రమత్తను తేలికగా తీసుకోవద్దని కోరారు.తుఫాను ప్రభావాన్ని బట్టి ప్రభుత్వం పునరావాస కేంద్రాలును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు..ప్రభుత్వం అందించే సూచనలను పాటించి రైతులు తగు జాగ్రత్తలు ముందే తీసుకోవాలని, తుఫాన్ ప్రభావం నాలుగు రోజులపాటు ఉంటుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని,
సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



జగ్గంపేట ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ స్థానికంగా ఉన్న బాలికలవసతి గృహాలను ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేట శివారు బాలికల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలించి వంటశాలను తనిఖీ చేశారు. స్వయంగా వంట చేస్తున్నప్పుడు ఆయన ఆహార పదార్థాలను పరిశీలించి రుచిని చూశారు. వసతి గృహాల్లో ఉన్న లోటుపాట్లను సరిదిద్దెల అధికారులకు ఆదే సాలిచ్చారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ , తాసిల్దార్ రమేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె వల్లి , తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు !

**– జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు, ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): నేడు జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోంతా తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వెండిపైనా రుణాలు... ఆర్బీఐ కీలక నిర్ణయం!

**దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీ రూ.1.70 లక్షల వరకు చేరిన వైనం**



అమరావతి ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ఇకపై వెండి వస్తువులకు బ్యాంకుల్లో తాకట్టు రుణాలు ఇచ్చే సదుపాయంఆదేశాలు జారీ చేసిన ఆర్బీఐబంగారంపై రుణాల మాదిరిగానే ఇకపై వెండిపై కూడా రుణాలు లభించనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త మార్గదర్శకాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఆర్బీఐ తాజా ఆదేశాల ప్రకారం వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీఎస్) వెండి నగలు, ఆభరణాలు, కాయిన్స్‌ను తనఖా పెట్టుకుని రుణాలు మంజూరు చేయవచ్చు. అయితే వెండి కడ్డీలు, ఈటీఎఫ్‌లపై రుణాలు ఇవ్వరాదని స్పష్టం చేసింది.ఒక వ్యక్తి గరిష్టంగా 10 కేజీల వరకు వెండిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు. అలాగే 500 గ్రాముల బరువులోపు సిల్వర్ కాయిన్స్ తాకట్టు పెట్టుకోవడానికి అనుమతి ఉంది. రుణ పరిమాణం వెండి ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించబడుతుందని పేర్కొంది.ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీకి రూ.1.70 లక్షల వద్ద ఉంది. కొన్ని నెలల క్రితం రూ.2 లక్షల మార్క్ దాటిన సంగతి తెలిసిందే.వెండి రేటు పెరగడానికి కారణాలువెండిని కేవలం ఆభరణాలకే కాకుండా పారిశ్రామిక రంగాల్లోనూ విస్తృతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విద్యుత్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, కండక్టర్లు, వైద్య రంగం, నీటి శుద్ధి, ఫోటోగ్రఫీ తదితర రంగాల్లో సిల్వర్ వినియోగం పెరగడంతో రేట్లు గణనీయంగా పెరిగాయి.వెండి మార్కెట్ పెరుగుదల నేపథ్యంలో ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం ఆర్థిక రంగంలో కీలక మలుపుగా భావిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ధ్యేయంగా సిద్ధం కావాలి

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు**



అవనిగడ్డ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ధ్యేయంగా సిద్ధం కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసైనికులు సేవే పరమావధిగా ప్రజాభిమానం పొందాలన్నారు. ప్రతి గ్రామంలో జనసేనకు పట్టున్న నాయకత్వం రూపొందాలని, తద్వారా ప్రజాభిమానం చూరగొనాలని సూచించారు. కూటమి ఐక్యతకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకే యుగంధర్, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, దివి ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, మోపిదేవి, కోడూరు మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, గ్రామ కన్వీనర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, ఆసుపత్రి డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదప్రోలు వైస్సార్సీపీ పార్టీ గ్రామ కన్వీనర్ ని పరామర్శించిన-మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ జంజ్యావుల రాము ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స చేయించుకొని అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి ఈరోజు ఉదయం వారి నివాసం వద్ద రాముని పరామర్శించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు, రాము ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), మోపిదేవి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చోడబత్తిన పూర్ణచంద్రరావు, పెదప్రోలు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ఆది రాంబాబు, వార్డు మెంబెర్ యల్లమల్లి రాజశేఖర్, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కర్ రావు, వైఎస్ఆర్సీపీ గ్రామ బూత్ కన్వీనర్ డొక్కా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా' తుపాను దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయండి

*ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కు మంత్రి కందుల దుర్గేష్ సూచన*

*ఎర్రకాలువ ముంపు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, పంట నష్టపోకుండా రైతాంగానికి మార్గదర్శకత్వం అందించాలని మంత్రి దుర్గేష్ ఆదేశాలు జారీ*



రాజమహేంద్రవరం అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి 'మొంథా' తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా "మొంథా" తుఫాన్ పైప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి సూచించారు. తుఫాన్ ప్రభావం, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిత్యావసర వస్తువులకు, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సహాయక చర్యలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల ఎర్రకాలువ ముంపుకు పంట నష్టపోకుండా రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని, ఎర్రకాలువ గట్లు తెగకుండా పటిష్ట పరిచేందుకు ముందస్తుగా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురికాకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

# జలదంకి మండలంలో కలెక్టర్ పర్యటించారు



కావలి(జలదంకి) ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): కావలి డివిజన్ పరిధిలోని జలదంకి మండలంలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల ఆదివారం కావలి ఆర్డిఓ వంశీకృష్ణ తో కలిసి పర్యటించారు. సందర్భంగా కమ్మవారిపాలెం గ్రామం, చామదల గ్రామంలోని ఉబ్బలవాగు, కృష్ణాపాడు గ్రామంలోని నెరెళ్ల వాగు, గోపన్నపాలెం గ్రామంలోని ఊళ్ల వాగు ప్రవాహ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గత వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ శాఖల ఏఈ లకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మోపిదేవి జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**ఆరో తరగతి విద్యార్థి భార్గవ్(11) మృతి పై ఆరా?**
**వెంటనే ఉపాధ్యాయులు తో సమీక్ష సమావేశం..**
**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై మండిపడ్డ-బిసి వెల్ఫేర్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ.ఎస్.సత్యనారయణ**



అవనిగడ్డ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): మోపిదేవి జ్యోతి రావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలను శనివారం రాత్రి ఆకస్మికంగా బిసి వెల్ఫేర్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సత్యనారయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గతవారం గురుకుల పాఠశాలలో ఆరోవతరగతి చదువుతూ మృతి చెందిన ఆరేవరపు భార్గవ్ ( 11) మృతి జరిగిన సంఘటను ఆరాతీసినారు..వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు తో సమీక్ష సమావేశం నిర్వహించి, రికార్డు తనిఖీ చేశారు.. వంటశాలలో భోజనం కర్రీస్ రుచిచూసినారు,అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ పై మండిపడ్డారు..విద్యార్థులు వసతి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలి హితవు పలికారు..

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**
**67 మంది లబ్ధిదారులకు రూ.53,24,683 సహాయం**
**ఇప్పటికి 749మంది లబ్ధిదారులకు రూ.5,58,59,304 సీఎంఆర్ఎఫ్ సహాయం**




అవనిగడ్డ ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 67 మంది లబ్ధిదారులకు రూ.53,24,683 సహాయాన్ని చెక్కుల రూపంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికి 21విడతల్లో 749మంది లబ్ధిదారులకు రూ.5,58,59,304 సీఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినట్లు వివరించారు. పేదలు తాము అత్యవసరంగా పొందిన వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కోసం పంపే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తూ సీఎంఆర్ఎఫ్ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్)

**ఆసక్తి గా తిలకించిన విద్యార్థులు**





కడప, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలమేరకు పోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్బంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'ఓపెన్ హౌస్' ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే ఆయుధాలు , దుస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ వారోత్సవాల్లో ప్రజల యొక్క శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.బాంబు డిస్పోజబుల్ టీం,ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల %-% విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్, సి.సి.టి.ఎన్.ఎస్, ఫోరెన్సిక్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ తదితర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పో జల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. నగరంలోని వివిధ స్కూళ్లకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు స్వామినాయక్, అప్పలనాయుడు,రామస్వామిరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వుదయం



# నిధుల కొరత ,సిబ్బంది కొరత ,ప్రణాళిక లోపం వల్ల రాష్ట్రంలో నత్తనడక సాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లి, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) నిధుల కొరత, సిబ్బంది కొరత, ప్రణాళిక లోపం, ప్రాధాన్యత క్రమం లేకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు నత్తనడక సాగుతున్నాయని ,డబ్బు ఖర్చుయినప్పటికీ ఫలాలు రైతులకు ,ప్రజలకు అందడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.ఆదివారం కడప ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో తులసిరెడ్డి తో పాటు సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి లక్ష్మీనారాయణ ,విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ,రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్ ,సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షులు నల్లమోతు చక్రవర్తి లతోపాటు వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలేరు నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టు కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎంతో ముఖ్యమైనదని ,రెండు లక్షల 72 వేల ఎకరాలకు సాగునీటిని అందించే విధంగా, ఐదు లక్షల మందికి త్రాగునీరు అందించే విధంగా 1988లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై 7,457 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కానీ 37 సంవత్సరాలైనా ఇప్పటివరకు ఒక ఎకరాకు కూడా నీరు అందడం లేదు. కేవలం 1500 ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ మాత్రం కల్పించడం జరిగింది. ఇంకా ఫేస్ 1 పనులే పూర్తికాలేదు. ఫేస్ టు కింద ఒకటి, రెండు ,మూడు ప్యాకేజీల్లో 63.5 6% పనులు కాగా ప్యాకేజీ 4 నుండి 14 వరకు ప్రారంభమే కాలేదు. అదేవిధంగా కర్నూలు కడప, నెల్లూరు చిత్తూరు జిల్లాలలో ఐదు లక్షల ,75 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా 1983లో తెలుగు గంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. 42 సంవత్సరాలైనా ఇప్పటివరకు కేవలం 96, 485 ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్ పొటెన్షియల్ కల్పించడం జరిగింది. ఇదే పరిస్థితి హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులలో కూడా ఉంది. నిధుల కొరత ,సిబ్బంది కొరత ,ప్రాధాన్యత క్రమం లేకపోవడం, ప్రణాళిక లోపం వలన ఈ పరిస్థితి దాపురించింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర వార్షిక బడ్జెట్లో 15% సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి ఖర్చుపెట్టేవి. అందువల్ల శ్రీశైలం ,నాగార్జునసాగర్ ,ప్రకాశం బ్యారేజ్, ధవలేశ్వరం బ్యారేజ్ పూర్తి కావడమే కాకుండా తెలుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ ,పులిచింతల తదితర ప్రాజెక్టులలో సింహభాగం పూర్తి చేయడం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ,వైకాపా పార్టీలు బడ్జెట్ కేటాయింపులలో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం గణనీయంగా తగ్గించడం జరిగింది. టిడిపి పాలనలో 9 శాతానికి ,వైకాపాలనలో ఐదు శాతానికి తగ్గించడం జరిగింది .ప్రస్తుతం కూటమి పాలనలో మరింత తగ్గించడం జరిగింది .కేవలము నాలుగు శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది. రాష్ట్ర వార్షిక బడ్జెట్ మూడు లక్షల 22వేల 580 కోట్ల రూపాయలు కాగా సాగునీటి రంగానికి కేటాయించింది కేవలము 12 వేల కోట్ల రూపాయలు%అ%మాత్రమే. నిధులు లేని కారణంగా ప్రాజెక్టుల నిర్మాణం నతనడక సాగుతుండగా ,నిర్వహణ లోపము కొట్టొచ్చినట్లు కనబడుతోంది. సాగునీటి రంగం శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 185 ఏఈఈ పోస్టులు ,360 ఏఈ పోస్టులు ,130 డి ఈ ఈ పోస్టులు, 126 ఈ ఈపోస్టులు ,38 %జాబు% పోస్టులు, 17 సీఈ పోస్టులు, మూడు %జుచీజ% పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

2309 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి.

దీనికి తోడు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక ఆల్మట్టి ఎత్తును 519 మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచుతోందని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నీటి కేటాయింపు లేకుండా, అనుమతులు లేకుండా పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తోందని వారు అన్నారు .

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వారు పలు సూచనలు చేశారు .

1. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో సాగునీటి రంగానికి 15% నిధులు కేటాయించి ఖర్చు చేయాలి.

2. . శాఖా పరంగా ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

3. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తును పెంచకుండా చర్యలు తీసుకోవాలి.

4. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ అక్రమంగానిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ,డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను ఆపు చేయించాలి.

5. శ్రీశైలం జలాశయంలో కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండేటట్లు చూడాలి. 6. వరదలకు దెబ్బతిన్న శ్రీశైలం ప్లన్జ్ పూలుకువెంటనే మరమ్మతులు చేపట్టాలి.. 7. కృష్ణానది యాజమాన్యబోర్డు కార్యాలయాన్ని శ్రీశైలం రిజర్వాయర్కు సమీపంలో ఏర్పాటు చేయాలి. 8. 8. బచావత్%జ%అవార్డు ప్రకారం కృష్ణా నదిలో ప్రాజెక్టుల వారీగా నవ్యాంధ్రకు కేటాయించిన 512 టీఎంసీల నికర జలాలపై న్యాయపరమైన పోరాటం చేయాలి.

9. ఆచరణ సాధ్యం కానీ పోలవరం బనకచర్ల ఎత్తిపోతల పథకాన్ని విరమించుకోవాలి.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి , సత్తార్ ,ఏకాదశి రెడ్డి ,కుల్లాయప్ప, అరీపుల్లా, పాల్ సుధాకర్,అమర్నాథరెడ్డి , తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు

త్వరలో సాగునీటి రంగం ఉన్నతాధికారులను ,సంబంధిత మంత్రిని ,ముఖ్యమంత్రిని కలిసి నివేదిక సమర్పిస్తామని తులసి రెడ్డి ,లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, భవానీ ప్రసాద్, చక్రవర్తి అన్నారు.

# పురుషసింహ సంకర రూపమే పురుష మృగం



వల్లూరు, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) :వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై, శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ స్తంభంపై పురుష మృగం(పురుషుని తల సింహ%శీ% లేదా పులి శరీరభాగంతో కలగలిసి ఏర్పడిన రూప%శీ%) కుడ్య శిల్పం బహుచిత్రంగా ఉందని ఆదివారం రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు. మహాభారతంలోని పురుష మృగ కథ ప్రకారం యుధిష్టరుడు ఒక యజ్ఞం చేయటానికి పురుష మృగం తీసుకొని రమ్మని భీమునికి పురమాయించాడని తెలిపారు. అడవి మధ్యలో పురుష మృగాన్ని భీముడు గుర్తించాడు.

ఆసమయంలో పురుష మృగం భీమునితో నీవు నన్ను పరుగులో ఓడించ గలిగితే నీతో నేను వస్తానని పందె%శీ% పెట్టుకుంటారని చెప్పారు. హస్తినాపురం నగరానికి నేను ముందు వెళ్తే భీమా నీవు నా బానిస అవుతావని పురుష మృగం చెప్తాడని వివరించారు. ఒకవేళ నేను ఓడిపోతే భీమా నీవు ఏమి చెప్పినా నేను చేస్తాన%శీ%టారని తెలిపారు. భీముడు దానికి ఒప్పుకొని పరుగెత్తడంప్రారంభించాడని చెప్పారు. భీముడు హస్తినలో కాలు పెట్టగానే ఆ కాలును పురుష మృగం పట్టుకొని నేను విజయం సాధించానని, భీమా నీవు ప్రస్తుతం నా బానిసవని ప్రకటిస్తాడని వివరించారు. భీముడు దీనికి అంగీకరించలేదన్నారు. పురుష మృగం యుధిష్టరన్ని తీర్పు చెప్పవన్నాడని తెలిపారు. యుధిష్టరుడు నా తమ్ముడిని రెండు సమాన భాగాలుగా చీల్చి నీవు పట్టుకున్న కాలి భాగం నీకు మరొక భాగం నాకని చెప్పారన్నారు. తన తమ్ముణ్ణి చంపటానికి వెనకాడని యుధిష్ఠిరుని తీర్పుకు మెచ్చుకొని భీముని వదులుతానని చెప్పి , పురుష మృగం యుధిష్టురుడు చేసే యజ్ఞానికి వస్తాడని వివరించారు. యజ్ఞం విజయవంతం అవటంతో తిరిగి పురుషమృగం అడవికి చేరుకుంటాడని తెలిపారు.

ఈ కుడ్య శిల్పంలో సగభాగం మనిషి రూపం మిగిలిన సగభాగం సింహం లేదా పులి శరీర భాగంతో చిత్రీకరించారని తెలిపారు. తల పైన ఒక కిరీటాన్ని,చెవులకు పెద్ద లోలాకులు, పొడవాటి గడ్డాన్ని సుందరంగా చెక్కారని, ఇది ఆనాటి శిల్ప కళా నైపుణ్యానికి ఇదినిదర్శనమన్నారు. మిగిలిన శరీర భాగం లో ముందరికి కాళ్లలో ఎడమ కాలు పైకి ఎత్తి కుడికాలు క్రిందికి దించినట్లుగా, వెనుక కాళ్లలో ఎడమ కాలు కొద్దిగా ఉంచినట్లుగా కుడికాలు నిటారుగా ఉన్నట్లుగాచిత్రీకరించారని వెల్లడించారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో ఉచిత వైద్య శిబిరాలు.



చింతకొమ్మదిన్నె, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మండలంలోని ఇప్పెంట హరిజనవాడ, రసూల్ పల్లి హరిజనవాడ, పబ్బాపురం హరిజనవాడ, బుగ్గలపల్లె హరిజనవాడ గ్రామాల్లో గవర్నమెంట్ డాక్టర్ల చేత ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ శిబిరాలలో ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి సాధారణ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి రక్తపరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం వలన దాదాపు 15 గ్రామాల ప్రజలు లబ్ధి పొందారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని గ్రామీణులు ఇలాంటి శిబిరాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. నెలకోసారి ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే గ్రామస్థులకు ఎంతో మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. బుగ్గలపల్లెలో జరిగిన ఈ కార్యక్రమంలో బుగ్గలపల్లె కిరణ్ కుమార్ రెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు, గూడ ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ గంపల నాగముని, ఎదురూరు వెంకటసుబ్బయ్య, గుడిసె రవి, బిట్టి వెంకటేష్, వి.ఆర్.ఓ లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఐ.సి మెగా కుంభకోణం మోడీపై మనీ లాండరింగ్ కేసు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్



కడప, అక్టోబర్ 26, (వుదయం ప్రతినిధి) భారత బీమా సంస్థకు చెందిన రూ. 33 వేల కోట్ల రూపాయల నిధులను అదాని కార్పొరేట్ కంపెనీలకు దారి మళ్లించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో మధ్యతరగతి, పేద ప్రజలు తమ భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న సుమారు 33 వేల కోట్ల రూపాయలను అదాని కార్పొరేట్ కంపెనీల కు ప్రధాని నరేంద్ర మోడీ దారి మళ్లించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ మెగా కుంభకోణానికి పాల్పడ్డాడని ధ్వజమెత్తారు. పర్యవసానంగా ప్రజల సొమ్మును దోపిడీ చేసిన ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రహీనుడయ్యారన్నారు. అమెరికాలోని వాషింగ్టన్ పోస్ట్ అనే ఆంగ్ల దినపత్రిక కథనం ప్రకారం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంయుక్తంగా కలిసి ఈ ఏడాది మే నెలలో అదాని కంపెనీలకు ఎల్ఐసి నిధులు దారి మళ్ళించారన్నారు. అమెరికాలో అదాని పై అవినీతి, లంచగొండితనం, ఆర్థిక నేరం పై కేసులు నడుస్తున్నాయన్నారు. దరిమిలా ప్రపంచంలోని ఏ బ్యాంకు కూడా అదానికి అప్పు ఇవ్వలేదన్నారు. ఈ పరిస్థితుల్లో అదాని నీ కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల సొమ్మును దారాదత్తం చేశాడన్నారు. గతంలో ఎల్ఐసి ప్రైవేటీకరణ ప్రయత్నించి నా ప్రధాని నరేంద్ర మోడీ నీ ప్రజలు, ఎల్ఐసి ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. అంతేకాకుండా ఎల్ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో వెనక్కు తగ్గినట్లు ఆరోపించారు. ప్రస్తుతం పరోక్షంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను కాకుండా ఎల్ఐసి నిధుల ప్రైవేటీకరణకు నరేంద్ర మోడీ పాల్పడ్డాడని విమర్శించారు. ఇది పూర్తిగా ఎల్ఐసి ని ప్రైవేటీకరణ చేసినట్లే నని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక, నియంతృత్వ పాలనను సమర్థిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎల్ఐసి కుంభకోణంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును దోపిడీ చేసిన ప్రధాని నరేంద్ర మోడీని సమర్థిస్తారా లేదా వ్యతిరేకిస్తారా చంద్రబాబు తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. అదాని కంపెనీలు ఇప్పటికే అప్పుల ఊబిలో పీక లోతుల్లోకి కూరుకు పీకల్లోతుల్లోకి కూరుకు పోయాయన్నారు. ఈ పరిస్థితులలో ప్రజల సొమ్ము కూడా తిరిగి వస్తుందన్న భరోసా లేదన్నారు. ఈ మెగా కుంభకోణంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. రాజకీయ కక్ష తీర్చుకునేందుకు దుర్వినియోగం చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఈ ఎల్ఐసి నిధుల దారి మళ్లింపు పై వెంటనే కేసు నమోదు చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యుడైన ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అదాని నీ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ఎల్ఐసి ఉద్యోగులు ఎల్ఐసి సంస్థ,

దాచుకున్న నిధుల కోసం వెంటనే ఆందోళనలు చేపట్టాలని కోరారు. ఈ పోరాటంపై కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని స్పష్టం చేశారు.

# బాపట్ల రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయి స్వాధీనం

**బాపట్ల రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన ఈగల్, ఆర్పీఎఫ్ సిబ్బంది**

**ఒడిశాకు చెందిన ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



బాపట్ల ,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి): ట్రైన్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు బాపట్ల రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. పూరి తిరుపతి రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద ఈగల్, ఆర్‌పీఎఫ్ టీమ్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 21 కేజీల గంజాయి పట్టుబడింది. ప్రాథమిక విచారణలో ప్రకాశ్ అనే వ్యక్తి ఒడిశాలోని బరంపూర్ నుంచి కేరళకు ఈ గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. రైల్వే స్టేషన్లలో క్రమం తప్పకుండా తనిఖీలు కొనసాగిస్తామని, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈగల్ టీమ్ అధికారులు హెచ్చరించారు.

# కంట్రోల్ రూమ్ లోని అధికారులు జిల్లాలోని వారి శాఖలకు చెందిన అధికారులను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను అధిగమించాలి

**ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**ప్రజలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి**

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి, అక్టోబర్ 26, వుదయం ప్రతినిధి:"మొంథా" తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఉదయం తిరుపతికలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్టీసీ, మెడికల్ పోలీస్,అగ్నిమాపక శాఖ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో తుఫాను సందర్భంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మొంథా" తుఫానును తేలికగా తీసుకోరాదని, ఈ నెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను సందర్భంగా ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ పి ఎస్ డి సి ఎల్ కు సంబంధించి విద్యుత్ స్థంబాలు, తదితర పరికరాలను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఆ శాఖకు సంబందించిన సిబ్బంది అందరు వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని నియమించుకొని ఎప్పటికప్పుడు మేజర్ ప్రాజెక్ట్స్, మైనర్ ప్రాజెక్ట్స్, కెనాల్స్ ను తరచుగా నీటి మట్టాలను పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, ఆర్అండ్ బి , పంచాయతీ రాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా త్రాగునీటి ట్యాంకర్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాల కారణంగా అన్ని రకాల అత్యవసర మందులను ముందుగా సిద్దం చేసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ లోని రెవెన్యూ అధికారులు అన్ని శాఖలతో సమన్వయము చేసుకోవాలన్నారు. "మొంథా" తుఫానును ఎదుర్కునేందుకు అన్ని రకాల సహాయక చర్యలు తీసుకునేందుకు, జిల్లాలోని ఆర్ డిఓ లు, తహసీల్దార్ లు, ఇతర లైన్ డిపార్టుమెంట్లు సమన్వయము చేసుకోవాలన్నారు. అలాగే ముందస్తుగా జేసిబిలు, క్రేన్ లు,తదితర సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు సాధారణంగా ప్రయాణించేప్రాంతంలో కాజ్ వే లు ,ఇతర లోతట్టుగా వున్న బ్రిడ్జ్ లపై నీళ్లు పొంగి ప్రవహిస్తున్నపుడు ప్రత్యామ్నాయ మార్గాలలో సురక్షితంగా ప్రయాణికులను చేరవేసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను "మోన్థా"పై ప్రభుత్వ సన్నద్ధత అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులు నియామకం

**సమన్వయ బాధ్యతల్లో సిసోడియా, అజయ్ జైన్ కీలక పాత్ర**

అమరావతి, అక్టోబర్ 26వుదయం ప్రతినిధి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రత పెంచుకుంటూ తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. అక్టోబర్ 28న "మోన్థా" అనే తీవ్ర తుఫాను రూపంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తమైంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తీర ప్రాంత జిల్లాలన్నింటికీ సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరు తక్షణమే తమ తమ జిల్లాలకు చేరుకొని సైక్లోన్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, కలెక్టర్లతో సమన్వయంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్.పి. సిసోడియాను తూర్పు తీర ప్రాంతాల జోనల్ ఇన్‌చార్జిగా నియమించారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా నుండి చిత్తూరు వరకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. అజయ్ జైన్‌కు శ్రీకాకుళం జిల్లా నుండి కోనసీమ జిల్లాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇతర జిల్లాలకు కూడా ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. కె.వి.ఎన్. చక్రధరబాబు (శ్రీకాకుళం), పట్టణశెట్టి రవి సుబాష్ (విజయనగరం), నారాయణ భారత్ గుప్తా (మన్యం), వదరేవు వినయ్ చంద్ (ఏఎస్ఆర్), కె. కన్నా బాబు (తూర్పు గోదావరి), వి.ఆర్. కృష్ణ తేజా (కాకినాడ), విజయరామరాజు (కొనసీమ), వి. ప్రసన్న వెంకటేశ్ (పడమర గోదావరి), కాంతిలాల్ డాండే (ఏలూరు), అమ్రపాలి కటా (కృష్ణా), శశిభూషణ్ కుమార్ (ఎన్టీఆర్), ఎం. వేను గోపాల్ రెడ్డి (బాపట్ల), కోనా సశిధర్ (ప్రకాశం), డా. ఎన్. యువరాజ్ (నెల్లూరు), పి. అ??ణ్ బాబు (తిరుపతి), పి.ఎస్. గిరీశా (చిత్తూరు) జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. వీరు తుఫాను సమయంలో ఉపశమన, రక్షణ, సహాయక చర్యలను సమన్వయంగా నిర్వహించాలి. ప్రతి బాధిత కుటుంబానికి సాయం చేరేలా పర్యవేక్షించాలి. తుఫాను అనంతరం నష్టాల అంచనా, పరిహారం పంపిణీ, సాధారణ జీవనం పునరుద్ధరణ వరకు ఈ అధికారులు తమ బాధ్యతలు కొనసాగిస్తారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.